Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

సత్య మేవ జయతే తెలుగు దినపత్రికలో పనిచేయుటకువిలేకరులు కావలెను..వికారాబాద్.జిల్లా వ్యాప్తంగా వికారాబాద్ మండలం దారుర్, పరిగి, నియోజకవర్గం. పూడూర్. నవాబ్ పేట్. మర్పల్లి. కొడంగల్. కోట్ పల్లి. బంటారం.తాండూర్. నియోజకవర్గం. ప్రతి మండలంలో పనిచేయుటకు యువతి యువకులు కావలెను. కొత్త వారికీ మరియు. అనుభవం ఉన్న వారికీ అవకాశం ఇవ్వబడును. టైమ్ పాస్ కోసం ఫోన్ చేయవద్దు.. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.

1.జె. భాస్కర్. సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్.

2.వికారాబాద్ జిల్లా. స్టాఫ్ రిపోర్టర్ కిందొడ్డి. అంజయ్య ఫోన్ నెంబర్ 9573042872...

సంపుటి : 01 సంచిక : 205 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ మంగళవారం 19-08-2025 పేజీలు :12 వెల :2/-

## మరో యుద్ధం జరగొచ్చు... అమెరికా, ఇజ్రాయెల్ దేశాలకు ఇరాన్ హెచ్చరిక!

- ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా ఖమేనీ సలహాదారు యాహ్యా రహీమ్ సఫావీ హెచ్చరిక
- బలహీనంగా ఉంటే ఈ ప్రపంచంలో నలిగిపోతామని వ్యాఖ్య
- క్షిపణి, డ్రోన్, సైబర్ దాడుల సామర్థ్యం పెంచుకోవాల్సి ఉందని వెల్లడి

2లో



## రామంతాపూర్ ఘటనలో ఆరుకు చేరిన మృతులు



హైదరాబాద్: రామంతాపూర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుల ఘటనలో మృతుల సంఖ్య ఆరుకు చేరింది. కృష్ణాష్టమి సందర్భంగా ఆదివారం రాత్రి రామంతాపూర్‌లోని గోకులేనగర్‌లో ఆదివారం రాత్రి రథయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఊరేగింపు రథానికి విద్యుత్ తీగలు తగలడంతో ఐదుగురు అక్కడికక్కడే మృతించెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఉస్మానియా దవాఖానలో చికిత్స పొందుతున్న గణేశ్ అనే వ్యక్తి పరిస్థితి విషమించడంతో మరణించారు. దీంతో మృతుల సంఖ్య ఆరుకు పెరిగింది. మిగిలిన ముగ్గురి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు తెలుస్తున్నది. ఘటనా స్థలంలోనే కృష్ణయాదవ్ (21), సురేశ్ యాదవ్(34), శ్రీకాంత్‌రెడ్డి (35), రుద్రవికాస్ (39), రాజేంద్రరెడ్డి (45) మరణించారు. వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం

మిగితా 2లో

చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి జైశంకర్‌ను కలిసి సరిహద్దు వివాదం, ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యితో జరిగిన సమావేశంలో ఉగ్రవాదంపై పోరాటానికి ప్రధాన ప్రాధాన్యత అని ఎస్ జైశంకర్ అన్నారు. భారతదేశం, చైనా మధ్య స్థిరమైన, సహకార, దార్శనిక సంబంధాన్ని నిర్మించడానికి మా చర్చ దోహదపడుతుందని ఆశిస్తున్నట్లు ఆయన అన్నారు.చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యితో జైశంకర్ సమావేశం.. సరిహద్దు వివాదం, ద్వైపాక్షిక సంబంధాలపై చర్చ చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి సోమవారం భారతదేశానికి వచ్చారు.

# చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యితో జైశంకర్ సమావేశం..

### సరిహద్దు వివాదం, ద్వైపాక్షిక సంబంధాలపై చర్చ



ఢిల్లీ విమానాశ్రయంలో స్వాగతం లభించింది.అజిత్ దోవల్ ఆహ్వానం మేరకు రెండు రోజుల పర్యటన నిమిత్తం యి భారతదేశానికి వచ్చారు. ఢిల్లీ చేరుకున్న తర్వాత, చైనా విదేశాంగ మంత్రి తన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరు నాయకులు సరిహద్దు వివాదం, ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. భారతదేశం, చైనా మధ్య జరిగిన ప్రతినిధి బృందం స్థాయి చర్చల సందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ.. “అన్ని రూపాల్లో, వ్యక్తీకరణలలో ఉగ్రవాదంపై పోరాటానికి ప్రధాన ప్రాధాన్యత అని ..తమ అభిప్రాయాలను పంచుకునే సమయం కోసం నేను ఎదురు చూస్తున్నాను. మొత్తంమీద మా చర్చలు భారతదేశం, చైనా మధ్య స్థిరమైన, సహకార,దార్శనిక సంబంధాన్ని నిర్మించడానికి దోహదపడతాయని ఆశిస్తున్నామని చెప్పారు. చైనాలో జరగనున్న %బాజూ% శిఖరాగ్ర సమావేశానికి ముందు వాంగ్ యి భారతదేశానికి వచ్చారు. మంచి ఫలితాలు, నిర్ణయాలతో విజయవంతమైన శిఖరాగ్ర సమావేశం జరగాలని మేము కోరుకుంటున్నామని చెప్పారు. జైశంకర్ స్వాగతం పలికారు. భారత విదేశాంగ మంత్రి మాట్లాడుతూ ‘భారతదేశం, చైనా ప్రత్యేక ప్రతినిధుల మధ్య 24వ రౌండ్ చర్చల కోసం మిమ్మల్ని, మీ ప్రతినిధి బృందాన్ని

మిగితా 2లో



## ముంబైలో కుండపోత వర్షం..

### కిందికి దిగలేక గాల్లోనే చక్కర్లు కొట్టిన విమానాలు!

- భారీ వర్షాలతో ముంబై అతలాకుతలం.. విమానాలు, రైళ్లు ఆలస్యం
- ల్యాండింగ్‌కు వీల్లేక గాల్లోనే చక్కర్లు కొట్టిన 9 విమానాలు లోతట్టు ప్రాంతాలు జలమయం, భారీగా ట్రాఫిక్ జామ్
- ఆగస్టు 19 వరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ
- స్కూళ్లు, కాలేజీలకు హాఫ్ డే సెలవు ప్రకటించిన బీఎంసీ

2లో




## అమెజాన్‌లో ఉద్యోగాల జాతర... 1.5 లక్షల మందికి ఛాన్స్

- పండగ సీజన్ కోసం అమెజాన్ భారీ నియామకాలు దేశవ్యాప్తంగా 1.5 లక్షలకు పైగా తాత్కాలిక ఉద్యోగాలు
- హైదరాబాద్ సహా 400 నగరాల్లో అవకాశాలు
- మహిళలు, దివ్యాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత
- ఉద్యోగులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు, ముందస్తు జీతం సౌకర్యం
- ఫుల్‌ఫిల్‌మెంట్, డెలివరీ విభాగాల్లో ఉద్యోగాలు

2లో

## నరేంద్ర మోదీతో శుభాంశు శుక్లా భేటీ... ప్రధానికి వ్యోమగామి అపురూప కానుక

- ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయిన వ్యోమగామి శుభాంశు శుక్లా
- అంతరిక్షంలోకి తీసుకెళ్లిన జాతీయ జెండాను ప్రధానికి బహూకరణ
- తన యాత్ర అనుభవాలను, ప్రయోగాల వివరాలను పంచుకున్న శుక్లా
- వ్యోమగామిని అభినందించిన ప్రధాని మోదీ
- పార్లమెంటులోనూ శుభాన్షు శుక్లాపై ప్రశంసల వర్షం



## ఇవేం పాసులు



2లో

- ఉస్మానియా వర్సిటీ స్నాతకోత్సవం..
- తూతూ మంతంగా మీడియా పాసులు పార్కింగ్ స్టిక్కర్‌తో కూడిన ఆహ్వానపత్రం
- మండిపడుతున్న మీడియా ప్రతినిధులు ఎన్నడూ ఇలాంటి పరిస్థితి లేదంటూ ఆవేదన



## ముంబై గణేశుడికి రూ. 474 కోట్ల బీమా.. కారణమిదే!

- ముంబై జీఎస్‌బీ సేవా మండల్ గణేశుడికి రూ. 474.46 కోట్ల భారీ బీమా
- గతేడాదితో పోలిస్తే భారీగా పెరిగిన ఇన్సూరెన్స్ కవరేజీ
- విపరీతంగా పెరిగిన బంగారం, వెండి ధరలే ప్రధాన కారణం
- స్వామివారికి 66 కిలోల బంగారం, 336 కిలోల వెండి ఆభరణాలు సిబ్బంది, వాలంటీర్ల కోసమే రూ. 375 కోట్ల వ్యక్తిగత ప్రమాద బీమా
- భక్తులు, మండపం రక్షణకు మరో రూ. 30 కోట్ల కవరేజీ

2లో

సత్యమేవ జయతే



# చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యితో జైశంకర్ సమావేశం..

భారతదేశానికి స్వాగతిస్తున్నానని చెప్పారు. 2024 అక్టోబర్‌లో కజాన్‌లో మన నాయకులు సమావేశమైన తర్వాత చైనా మంత్రి మన దేశంలో పర్యటన చేయడం ఇదే తొలిసారి. ఈ సందర్భం మన ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. ప్రపంచ పరిస్థితి, పరస్పర ఆసక్తి ఉన్న కొన్ని అంశాలపై అభిప్రాయాలను మార్పిడి చేసుకోవడానికి కూడా ఇది సరైన సమయం అని అన్నారు.'రెండు దేశాలు ఇప్పుడు ముందుకు సాగాలని కోరుకుంటున్నాయి' మన సంబంధాలలో క్లిష్ట దశను చూసిన తర్వాత ఇప్పుడు రెండు దేశాలు ముందుకు సాగాలని కోరుకుంటున్నాయి. అయితే దీనికి ఇరు దేశాల వైపుల నుంచి స్పష్టమైన, నిర్మాణాత్మక విధానం అవసరం. ఆ ప్రయత్నంలో మనం మూడు పరస్పర విషయాలను గుర్తుంచుకోవాలి %-% పరస్పర గౌరవం, పరస్పర సున్నితత్వం ,పరస్పర ఆసక్తి అని చెప్పారు. విభేదాలు వివాదాలుగా మారకూడదు. పోటీ లేదా సంఘర్షణగా మారకూడదు" అని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు.

చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యితో జరిగిన సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడుతూ, "ప్రపంచంలోని రెండు అతిపెద్ద దేశాలు కలిసినప్పుడు, అంతర్జాతీయ పరిస్థితి గురించి చర్చించడం సహజం. మేము న్యాయమైన, సమతుల్యమైన, బహుళ ధ్రువ ప్రపంచ క్రమాన్ని కోరుకుంటున్నాము. ప్రస్తుత వాతావరణంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వాన్ని కొనసాగించడం,మెరుగుపరచడం కూడా స్పష్టంగా అవసరం.

చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి ఏం చెప్పారు? చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి మాట్లాడుతూ, "సరిహద్దు ప్రాంతాల్లో మేము శాంతి, ప్రశాంతతను కాపాడుకున్నాము. మానస సరోవర సరస్సు యాత్రను తిరిగి ప్రారంభించాము. ఇరు దేశాల సహకారాన్ని విస్తరించడం , చైనా-భారత్ సంబంధాల మెరుగుదల , అభివృద్ధి వేగాన్ని మరింత బలోపేతం చేయడంలో మేము విశ్వాసాన్ని పంచుకున్నాము. తద్వారా మన సంబంధిత పునరుజ్జీవనాన్ని కొనసాగిస్తూ మనం ఒకరి విజయానికి ఒకరు దోహదపడవచ్చు .. ఆసియా, ప్రపంచానికి అత్యంత అవసరమైన నిశ్చయతను అందించవచ్చు అని అన్నారు.ప్రధాని మోదీతో భేటీ కానున్నవాంగ్ యి చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి తన రెండు రోజుల పర్యటన సందర్భంగా %చీూూ% అజిత్ దోవల్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కూడా కలవనున్నారు. రెండు దేశాల మధ్య రాజకీయ విశ్వాసం, ఆచరణాత్మక సహకారాన్ని పెంపొందించడం వాంగ్ పర్యటన ఉద్దేశ్యం. చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడుతూ వాంగ్ పర్యటన ద్వారా, నాయకుల మధ్య కుదిరిన ముఖ్యమైన ఏకాభిప్రాయాన్ని సాకారం చేసుకోవడానికి భారతదేశంతో కలిసి పనిచేయాలని చైనా ఆశిస్తోంది. ఉన్నత స్థాయి మార్పిడిని కొనసాగించడానికి. రాజకీయ విశ్వాసాన్ని పెంచడానికి. ఆచరణాత్మక సహకారాన్ని ప్రోత్సహించడానికి. విభేదాలను సరిగ్గా పరిష్కరించడానికి చైనా-భారత్ సంబంధాల స్థిరమైన, దృఢమైన , స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడానికి ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం అని చెప్పారు.

# మరో యుద్ధం జరగొచ్చు... అమెరికా, ఇజ్రాయెల్ దేశాలకు ఇరాన్ హెచ్చరిక!

మధ్యప్రాచ్యంలో మరోసారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. అమెరికా లేదా ఇజ్రాయెల్‌తో ఎప్పుడైనా మరో యుద్ధం సంభవించవచ్చని ఇరాన్ సంచలన హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీకి అత్యంత కీలకమైన సైనిక సలహాదారు యాహ్యా రహీమ్ సఫావీ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలే తమ దేశంపై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు చేసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.స్థానిక మీడియాతో మాట్లాడుతూ, ఇరాన్ ప్రస్తుతం శాంతియుత పరిస్థితుల్లో లేదని, యుద్ధ వాతావరణంలోనే ఉందని సఫావీ స్పష్టం చేశారు. "మేము శాంతి ఒప్పందంలో లేము, యుద్ధ స్థితిలో ఉన్నాము. అమెరికా లేదా ఇజ్రాయెల్‌తో మాకు ఎలాంటి ఒప్పందం లేదు. మరో యుద్ధం జరగవచ్చు, ఆ తర్వాత బహుశా యుద్ధాలు ఉండకపోవచ్చు" అని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రపంచంలో బలహీనంగా ఉన్న దేశాలు నలిగిపోతాయని, అందుకే ఇరాన్ తనను తాను బలోపేతం చేసుకోవాలని ఆయన అన్నారు. రక్షణ, దాడితో పాటు దౌత్య, మీడియా, క్షిపణి, డ్రోన్, సైబర్ రంగాల్లోనూ ఇరాన్ శక్తివంతంగా మారాలని సూచించారు. "మేము సైనికులుగా అత్యంత దారుణమైన పరిస్థితులను ఊహించే ప్రణాళికలు సిద్ధం చేస్తాం" అని యాహ్యా రహీమ్ సఫావీ తెలిపారు. ఈ వేసవిలో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల తర్వాత ఈ హెచ్చరికలు వెలువడ్డాయి. జూన్‌లో ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు టెహ్రాన్‌లోని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కమాండ్ సెంటర్లు, ఇతర స్థావరాలపై దాడులు చేశాయి. ఈ దాడులతో ఇరాన్ క్షిపణి, అణు కార్యక్రమాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు. తమ దేశాన్ని నాశనం చేయాలనుకుంటున్న ఇరాన్ అణు, బాలిస్టిక్ క్షిపణి ముప్పును తొలగించేందుకే ఈ ఆపరేషన్ ప్రారంభించామని ఆయన అన్నారు. అదే సమయంలో, 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్' పేరుతో జూన్‌లో ఇరాన్‌లోని ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌లలో ఉన్న మూడు ప్రధాన అణు కేంద్రాలపై దాడులు చేసినట్లు అమెరికా రక్షణ విభాగం పెంటగాన్ కూడా ధృవీకరించింది. తాజాగా ఇరాన్ చేస్తున్న హెచ్చరికలతో మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ భయాలు నెలకొన్నాయి.

# ముంబై గణేశుడికి రూ. 474 కోట్ల బీమా.. కారణమిదే!

**ముంబై :** దేశంలోనే అత్యంత సంపన్న గణేష్ మండలిగా పేరుగాంచిన ముంబై కింగ్స్ సర్కిల్‌లోని జీఎస్‌బీ సేవా మండల్, ఈ ఏడాది గణేష్ చతుర్థి ఉత్సవాల కోసం భారీ బీమా చేయించింది. ఈ సంవత్సరం ఏకంగా రూ. 474.46 కోట్ల విలువైన బీమా పాలసీని తీసుకోవడం విశేషం. గత ఏడాది ఈ మొత్తం రూ. 400 కోట్లుగా ఉండగా, ఈసారి గణనీయంగా పెరిగింది.

**బంగారం ధరలే కారణం**

ఈ బీమా కవరేజీ ఇంత పెద్ద మొత్తంలో పెరగడానికి ప్రధాన కారణం బంగారం, వెండి ఆభరణాల విలువ పెరగడమేనని నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం స్వామివారికి అలంకరించే 66 కిలోల బంగారం, 336 కిలోల వెండి ఆభరణాల విలువ అధికంగా ఉంది. గత సంవత్సరం 10 గ్రాముల బంగారం ధర రూ. 77,000 ఉండగా, ప్రస్తుతం అది రూ. 1,02,000కి చేరింది. ఈ కారణంగానే కేవలం ఆభరణాల రక్షణ కోసం తీసుకున్న 'ఆల్-రిస్క్' పాలసీ విలువ గత ఏడాది రూ. 43 కోట్ల నుంచి ఈసారి రూ. 67 కోట్లకు పెరిగింది.

**విభాగాల వారీగా బీమా వివరాలు**

ఈ మొత్తం రూ. 474.46 కోట్ల పాలసీలో అధికభాగం వాలంటీర్లు, పూజారులు, వంట సిబ్బంది, భద్రతా సిబ్బంది వంటి వారి వ్యక్తిగత ప్రమాద బీమా కోసమే కేటాయించారు. దీని విలువ రూ. 375 కోట్లుగా ఉంది. మండపానికి వచ్చే భక్తులు, పండల్, ఇతర నిర్మాణాల రక్షణ కోసం ప్రజా బాధ్యత (పబ్లిక్ లయబిలిటీ) కింద **రూ. 30 కోట్ల కవరేజీని తీసుకున్నారు.**

అగ్నిప్రమాదాలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ కోసం తీసుకున్న బీమా విలువలో మార్పు లేదు.

ఇది గత సంవత్సరం మాదిరిగానే రూ. 2 కోట్లుగా ఉంది.

అదనంగా, ఉత్సవాలు జరిగే ప్రాంగణం కోసం మరో రూ. 43 లక్షల పాలసీని కూడా తీసుకున్నట్లు న్యూ ఇండియా అస్యూరెన్స్ సంస్థ వెల్లడించింది.

# ఇవేం పాసులు

**ఉస్మానియా యూనివర్సిటీ:** రెండేండ్ల విరామం అనంతరం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవ నిర్వహణ అధికారుల నిర్వాకంతో అభాసుపాలవుతున్నది. ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ ముఖ్య అతిథిగా, చాన్సలర్ హెూదాలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు మీడియా ప్రతినిధుల పాసుల జారీని తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారు. కేవలం పార్కింగ్ స్టిక్కర్‌తో కూడిన చిన్న ఆహ్వానపత్రాన్ని అందజేసి.. చేతులు దులుపుకొంటున్నారు. దీనిపై మీడియా ప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గవర్నర్, ఇస్రో చైర్మన్ వంటి ప్రముఖుల సెక్యూరిటీ ఈ ఆహ్వానపత్రాలతో లోనికి వెళ్తే అనుమతిస్తారో లేదో అని మదనపడుతున్నారు. అధికారుల వైఖరిపై మండిపడుతున్నారు.

**మొదటి నుంచీ మీడియాపై వివక్ష..**

ప్రస్తుత వీసీ పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాకు దూరంగా ఉంటున్నారు. సాధారణంగా టీజీ సీపీజీఈటీ, టీజీ సెట్, డిగ్రీ పరీక్షా ఫలితాలు, దూరవిద్య ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల సమయాల్లో విలేకరుల సమావేశాలు నిర్వహించి, ఇతర విషయాలు సైతం ముచ్చటించడం పరిపాటి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన వీసీ.. బాధ్యతలు స్వీకరించి పది నెలలు గడిచినా.. ఒక్కసారి కూడా మీడియా ముందుకు రాలేదు. సాక్షాత్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రత్యేక ప్రసంగ కార్యక్రమాన్ని నిర్వహించినా.. ఆ వివరాలను సైతం కేవలం పత్రికా ప్రకటన రూపంలో విడుదల చేశారు. మీడియాకు మరీ మొహం చాటేయడం ఎందుకు అనుకున్నారో ఏమోకానీ స్నాతకోత్సవ వివరాలు వెల్లడించేందుకు మాత్రం బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశం వివరాలను గ్రూప్‌లో వెల్లడించిన అధికారులు.. ప్రత్యేకంగా ఈ మెసేజ్‌ను వేరే వాట్సాప్ గ్రూప్‌లలో పంపించకూడదని నిబంధన విధించడంతో పాటు కేవలం స్నాతకోత్సవ వివరాలు మాత్రమే వీసీ వెల్లడిస్తారని ప్రత్యేకంగా సెలవిచ్చారు. మీడియా సమావేశంలో కూడా ఎవరైనా ప్రతినిధులు ప్రశ్నించాలనుకుంటే కేవలం స్నాతకోత్సవానికి సంబంధించిన ప్రశ్నలే అడగాలని షరతు విధించారు.

# రెండు హత్యలు

**కూకట్‌పల్లిలో బాలిక..**

**నాగారంలో వ్యక్తి హత్య**

**నగరంలో శాంతి భద్రతలు రోజురోజుకూ దిగజారుతున్నాయి. వరుసగా జరుగుతున్న ఘటనలు కలకలం సృష్టిస్తున్నాయి. తాజాగా సోమవారం ఒకేరోజు వేర్వేరు చోట్ల ఇద్దరు హత్యకు గురికావడం భయాందోళనకు గురిచేస్తున్నది. కూకట్‌పల్లిలో పట్టపగలే ఇంట్లోకి చొరబడిన ఆగంతకులు బాలికను అత్యంత దారుణంగా హత్య చేయగా, నాగారంలో రిహాబిటేషన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తిని చంపేశారు.**

**మూసాపేట, ఆగస్టు 18 :** పట్టపగలు ఇంట్లోకి చొరబడి గుర్తుతెలియని వ్యక్తులు పన్నెండేండ్ల బాలికను దారుణంగా పొడిచి చంపారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న ఈ బాలికను కృరంగా చంపాల్సిన అవసరం ఎవరికొచ్చింది, దొంగలా? తెలిసిన వారా? అనే విషయంపై దర్యాప్తు సాగుతున్నది. ఘటన స్థలంలో ఉన్న సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో హంతకులు ఈజీగా అక్కడి నుంచి తప్పించుకుపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని సంగీత్‌నగర్‌లో జరిగిన ఈ ధారుణ ఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. సంగారెడ్డి జిల్లా ముక్తక్యాసరం ప్రాంతానికి చెందిన రేణుక, కృష్ణ దంపతులు కూకట్‌పల్లిలోని సంగీత్‌నగర్‌లో నివాసముంటున్నారు. గత రెండేండ్లుగా అక్కడ ఓ అపార్టుమెంట్‌లోని పెంట్‌హౌస్‌లో కిరాయికి ఉంటున్నారు. రేణుక ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తుండగా, కృష్ణ బైక్‌మెకానిక్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి కూతురు సహస్ర(12), కొడుకు సద్విన్ ఇద్దరు పిల్లలు. సహస్ర కేంద్రీయ విద్యాలయంలో 6వ తరగతి చదువుతున్నది. సోమవారం ఉదయం 9 గంటలకు సద్విన్‌ను స్కూల్‌కు పంపి దంపతులిద్దరు తమ విధులకు వెళ్లారు. సహస్ర స్కూల్‌కు సెలవు కావడంతో ఇంట్లోనే ఒంటరిగా ఉంది.

మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో కుమారుడికి లాంచ్ బాక్స్ తీసుకెళ్లేందుకు కృష్ణ ఇంటికి వచ్చాడు. ఇంటి తలుపులు తెరిచేసరికి బెడ్రూంలో బెడ్‌పై పొట్టపై. ఛాతిపై కత్తి పోట్లతో బాలిక విగత జీవిగా పడి ఉండటాన్ని గమనించాడు. వెంటనే కూకట్‌పల్లి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. విషయం తెలుసుకున్న తల్లి రేణుక ఇంటికి వద్దకు చేరుకొని కూతురి దారుణ హత్యను చూసి సొమ్మసిల్లి పడిపోయింది. ఘటన స్థలికి చేరుకున్న పోలీసులు పరిసరాలను పరిశీలించారు. అక్కడ ఉన్న సీసీ కెమెరాలు పనిచేయడం లేదని గుర్తించారు. డాగ్‌స్కాడ్, క్లూస్‌టీమ్‌తో ఆధారాలను సేకరించారు. బాలిక ఒంటిపై మూడు కత్తిపోట్లు ఉన్న పోలీసులు గుర్తించారు. వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఘటన స్థలిని బాలానగర్ డీసీపీ సురేష్‌కుమార్, కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్‌రెడ్డి, సీఐ వెంకట సుబ్బారావులు పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు.

**ఎవరు హంతకులు?**

ఇంట్లో పెంట్‌హౌస్‌లో బాలిక ఒంటరిగా ఉన్నదనే విషయం ఎవరికి తెలుసు? దొంగ తనానికి వచ్చిన వాళ్లు ఇంట్లో ఉండే సామగ్రిని అపహరిస్తారు..కానీ.. ఇక్కడ ఇంట్లో చోరీ జరుగలేదని ప్రాథమికంగా పోలీసులు గుర్తించారు. కేవలం బాలిక ఒంటరిగా ఉందనే విషయాన్ని తెలుసుకున్న వాళ్లే ఈ దారుణానికి ఒడిగట్టారని పోలీసులు భావిస్తున్నారు. సీసీ కెమెరాలు ఇంటి వద్ద పనిచేయడం లేదని పోలీసులు గుర్తించారు. అంటే సీసీ కెమెరాలు పనిచేయడం లేదనే విషయం అక్కడ ఉండే తెలిసిన వారికే అవగాహన ఉండే అవకాశాలున్నాయని పోలీసులు భావిస్తున్నారు. ఆర్థిక లావాదేవీలలో గొడవలు, పాత పగలు, వివాహేతర సంబంధాలతోనే ఇలాంటి ఘటనలు ఎక్కువగా జరుగుతుంటాయి.

ఆగంతకులు బాలికపై అఘాయిత్యానికి యత్నించడం దానికి బాలిక అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఆ విషయం బయటకు చెబుతుందని హత్యచేశారా? ఆయా కోణాలలో పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇందులో భాగంగానే మృతురాలి కుటుంబ సభ్యుల నేపథ్యాన్ని పోలీసులు ఆరా తీస్తున్నారు. దాంతో పాటు తరుచు ఎవరు అక్కడికి వచ్చిపోతుంటారు. ఆ అపార్టుమెంట్‌లో ఉన్న వారు, ఇంటి యజమాని, ఆ అపార్టుమెంట్ వద్దకు వచ్చిపోయే వారి వివరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. పెంట్‌హౌస్‌లో ఉండే వారి గూర్చి చుట్టూ పక్కల వారికి ఎక్కువ తెలిసి అవకాశాలు తక్కువ. అయితే పక్కాగా సమాచారం ఉన్న వారే ఈ దారుణానికి ఒడిగట్టి ఉంటారని పోలీసులు అనుమానిస్తూ ఆ దిశగా దర్యాప్తు చేపట్టారు. ఇదిలాఉండగా తండ్రిపై కూడా అనుమానాలు వ్యక్తం కావడంతో ఆయన ఆరోపణలు ఖండించారు.

**ఒంటరిని చూసి చంపారు: తల్లి, రేణుక**

నా కూతురు కేంద్రీయ విద్యాలయంలో 6వ తరగతి చదువుతున్నది. సోమవారం స్కూల్ లేకపోవడంతో ఇంట్లో ఒంటరిగా ఉంది. మేం ఇంట్లో లేనప్పుడు గతంలోనూ బాలిక ఒక్కతే ఉండేది. పాపను ఒంటరిగా చూసి చంపారు..పాపను చంపిన నిందితులను కఠినంగా శిక్షించాలి. నా కొడుకు స్కూల్ నుంచి బాక్స్ తీసుకురాలేదని స్కూల్ నుంచి ఫోన్ రావడంతో, బాక్స్ తీసుకోవడానికి నా భర్త ఇంటికి వచ్చి చూడడంతో పాప రక్తమడుగుల్లో పడి ఉంది. మాకు ఎవరితోనూ విభేదాలు లేవు.

**మా పాప భయపడదు: తండ్రి, కృష్ణ**

నాకు ఒక్కతే కూతురు నా మీద ఎందుకు అనుమానం వస్తుంది. నా కూతురిని నేను ఎందుకు చంపుతాను. ఎంత అన్యాయం నా పాను ఇంత దారుణంగా చంపారు. హంతకులను చంపితేనే మాకు మనశాంతిగా ఉంటుంది. మా పాప భయపడదు. ఒక్కతే అయినా ఇంట్లో ఉంటుంది, ఇంత దారుణంగా చంపాడు వాడు మనిషికాదు.

**నాగారంలోనూ.. కీసర:** నాగారంలోని జ్యోతి రిహాబిటేషన్‌లో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. కీసర సీఐ ఆంజనేయులు కథనం ప్రకారం.. వినాయక్‌నగర్‌లో నివాసముండే కృష్ణ మద్యానికి బానిసయ్యాడు. దీంతో అతడి కుటుంబసభ్యులు నాగారం ఎస్వీనగర్‌లో ఉండే జ్యోతి రిహాబిటేషన్ సెంటర్‌లో చేర్పించారు. కాగా, తాను ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నానని, తొందరలోనే ఇంటికొస్తానని కృష్ణ తన భార్యతో చెప్పాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం సెంటర్ యజమాని భాను అనే వ్యక్తి కృష్ణ కుమార్తెకు ఫోన్ చేసి 'మీ తండ్రి చనిపోయాడ'ని సమాచారం ఇచ్చాడు. హుటాహుటిన ఘటన స్థలానికి కుటుంబీకులు చేరుకొని కన్నీరుమున్నీరుగా విలపించారు. కాగా, ఈ ఘటనపై విచారణ జరిపినప్పుడు అక్కడి పేషంట్లు కృష్ణను రిహాబిటేషన్ సెంటర్ నిర్వాహకుడు ఖయ్యూం దారుణంగా కొట్టాడని వెల్లడించారు. కృష్ణను కొట్టిన ఖయ్యూం పరారైనట్లు తెలిసింది. సెంటర్‌లో ఉన్న రోగులను ప్రతిరోజూ ఖయ్యూం కొడుతారని మిగతా రోగులు తెలిపారు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించారు.

# అమెజాన్‌లో ఉద్యోగాల జాతర... 1.5 లక్షల మందికి ఛాన్స్

ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్ ఇండియా, రాబోయే పండగ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్తంగా భారీగా తాత్కాలిక ఉద్యోగాలను సృష్టించింది. పెరిగిన డిమాండ్‌ను తట్టుకోవడానికి ఏకంగా 1.5 లక్షలకు పైగా సీజనల్ ఉద్యోగ అవకాశాలను కల్పించినట్లు సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ నిర్ణయం పండగ సమయంలో ఉపాధి కోసం ఎదురుచూస్తున్న వేలాది మందికి శుభవార్తగా నిలిచింది. దేశంలోని 400 నగరాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. హైదరాబాద్, బెంగళూరు, ముంబై, ఢిల్లీ, పూణె, లక్నో, కొచ్చి వంటి ప్రధాన నగరాలు ఈ జాబితాలో ఉన్నాయి. ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు, సార్టింగ్ కేంద్రాలు, లాస్ట్-మైల్ డెలివరీ స్టేషన్లలో ఈ నియామకాలు చేపట్టనున్నారు. ఈ అవకాశాలలో వేలాది మంది మహిళలతో పాటు 2,000 మందికి పైగా దివ్యాంగులకు కూడా ప్రాధాన్యత ఇచ్చినట్లు అమెజాన్ పేర్కొంది. ఇప్పటికే చాలా మంది కొత్త సిబ్బంది విధుల్లో చేరినట్లు స్పష్టం చేసింది. ఈ విషయంపై అమెజాన్ ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ అభినవ్ సింగ్ మాట్లాడుతూ, "పండగ సీజన్ ముగిసిన తర్వాత కూడా చాలా మంది మాతో తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. ప్రతి ఏటా ఎంతోమంది తిరిగి మాతో పనిచేయడానికి వస్తుండటం సంతోషంగా ఉంది. మా ఉద్యోగుల భద్రత, శ్రేయస్సుకు మేము అత్యంత ప్రాధాన్యత ఇస్తాం" అని వివరించారు. ఉద్యోగుల సంక్షేమం కోసం పలు చర్యలు తీసుకుంటున్నట్లు కంపెనీ తెలిపింది. డెలివరీ సిబ్బంది విశ్రాంతి కోసం దేశవ్యాప్తంగా 'ఆశ్రయ్' రెస్ట్ సెంటర్ల సంఖ్యను 100కి పెంచినట్లు పేర్కొంది. అలాగే, 80,000 మంది డెలివరీ అసోసియేట్లకు కళ్లు, దంతాలు, బీఎంఐ వంటి ఉచిత ఆరోగ్య పరీక్షలు అందిస్తున్నట్లు వెల్లడించింది. దీనితో పాటు, ఉద్యోగుల ఆర్థిక సౌలభ్యం కోసం ప్రతి నెల 20వ తేదీలోపు తమ జీతంలో 80 శాతం వరకు విత్‌డ్రా చేసుకునే 'ఎర్లీ యాక్సెస్ టు పే' సదుపాయాన్ని కూడా కల్పిస్తున్నట్లు కంపెనీ తన ప్రకటనలో వివరించింది.

# ముంబైలో కుండపోత వర్షం...

ఆర్థిక రాజధాని ముంబైని సోమవారం భారీ వర్షాలు ముంచెత్తాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన కుండపోత వానలతో నగర జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. వర్షాల ప్రభావం విమాన రాకపోకలపై తీవ్రంగా పడింది. ప్రతికూల వాతావరణం, వెలుతురు సరిగా లేకపోవడంతో ముంబై విమానాశ్రయంలో దిగాల్సిన తొమ్మిది విమానాలు ల్యాండింగ్‌ను రద్దు చేసుకుని గాల్లోనే చక్కర్లు కొట్టాయి (గో-అరౌండ్). మరో విమానాన్ని అధికారులు వేరే నగరానికి మళ్లించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇండిగో, ఆకాశ ఎయిర్ వంటి విమానయాన సంస్థలు ప్రయాణికులకు కీలక సూచనలు జారీ చేశాయి. రోడ్లపై నీరు నిలిచిపోవడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో విమానాశ్రయానికి చేరుకోవడానికి అదనపు సమయం కేటాయించుకోవాలని కోరాయి. ప్రయాణానికి ముందు తమ విమాన స్టేటస్‌ను ఆన్‌లైన్‌లో సరిచూసుకోవాలని కూడా సూచించాయి.వర్షాల కారణంగా నగరంలోని అనేక ప్రధాన రహదారులు నీటమునిగాయి. వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, అంధేరి సబ్‌వే, లోఖండ్‌వాలా కాంప్లెక్స్ వంటి ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో వాహనాల రాకపోకలు నెమ్మదించి, భారీగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. అటు హార్బర్ లైన్‌లో లోకల్ రైళ్లు కూడా 15 నుంచి 20 నిమిషాల ఆలస్యంగా నడిచాయి.భారీ వర్షాల దృష్ట్యా బృహన్ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) ముందుజాగ్రత్త చర్యగా నగరంలోని పాఠశాలలు, కళాశాలలకు సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి హాఫ్ డే సెలవు ప్రకటించింది. మరోవైపు, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ముంబై, థానే ప్రాంతాలకు ఆగస్టు 19 వరకు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. కొన్నిచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. గడిచిన 24 గంటల్లో దహిసార్‌లో 188 మి.మీ., శాంతాక్రూజ్‌లో 85 మి.మీ. చొప్పున వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

# నరేంద్ర మోదీతో శుభాంశు శుక్లా భేటీ... ప్రధానికి వ్యోమగామి అపురూప కానుక



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారత కీర్తి పతాకాన్ని ఎగురవేసిన భారత వ్యోమగామి, వాయుసేన టెస్ట్ పైలట్ గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. దేశ రాజధానిలోని ప్రధాని అధికారిక నివాసంలో జరిగిన ఈ సమావేశంలో, శుక్లా ఒక అపురూపమైన కానుకను మోదీకి అందజేశారు. తన చారిత్రాత్మక 'యాక్స్-4' మిషన్‌లో భాగంగా అంతరిక్షంలోకి తీసుకెళ్లిన త్రివర్ణ పతాకాన్ని ఆయన ప్రధానికి బహూకరించారు. మానవసహిత అంతరిక్ష యాత్రలో భారత్ సాధిస్తున్న ప్రగతికి ఈ ఘటన ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా శుభాంశు శుక్లా తన అంతరిక్ష యాత్రలోని ఉత్కంఠభరిత క్షణాలను, ఎదురైన సవాళ్లను ప్రధానికి వివరించారు. అంతర్జాతీయ వ్యోమగాములతో కలిసి సుదీర్ఘకాలం అంతరిక్ష కేంద్రంలో గడిపిన అనుభవాలను పంచుకున్నారు.అక్కడ గురుత్వాకర్షణ లేని స్థితిలో మానవ శరీరంపై కలిగే మార్పులు, స్పేస్‌లో వ్యవసాయానికి సంబంధించిన టెక్నాలజీ వంటి కీలకమైన శాస్త్రీయ ప్రయోగాల వివరాలను తెలియజేశారు. ఈ ప్రయోగాలు భవిష్యత్తులో భారత్ చేపట్టనున్న ప్రతిష్ఠాత్మక 'గగన్‌యాన్' మిషన్‌కు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.

శుక్లా సాహసాన్ని, దేశభక్తిని ప్రధాని మోదీ ప్రశంసలతో ముంచెత్తారు. కేవలం సాంకేతిక విజయాన్నే కాకుండా, యువతరంలో స్ఫూర్తిని రగిలించారని అభినందించారు.మరోవైపు, పార్లమెంటు సైతం శుభాంశు శుక్లా చారిత్రాత్మక విజయంపై ప్రశంసలు కురిపించింది. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. భారత అంతరిక్ష ప్రయోగాల చరిత్రలో శుక్లా మిషన్ ఒక సువర్ణాధ్యాయమని కొనియాడారు. అయితే ఈ ప్రత్యేక చర్చలో ప్రతిపక్షాలు పాల్గొనలేదు. కానీ కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ 'ఎక్స్' వేదికగా శుక్లాను అభినందించారు. "ప్రతి భారతీయుడు గర్వపడేలా శుభాంశు శుక్లా ఈ యాత్రను పూర్తి చేశారు. మన గగన్‌యాన్ కార్యక్రమానికి ఇది ఒక కీలకమైన మైలురాయి" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.

# రామంతాపూర్ ఘటనలో ఆరుకు చేరిన మృతులు

గాంధీ దవాఖానకు తరలించారు. గాయపడిన వారిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గన్‌మెన్ శ్రీనివాస్ కూడా ఉన్నారు.

**రామంతాపూర్‌లో ఉద్రిక్తత..**

రామంతాపూర్‌లో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకున్నది. అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని బాధితుల కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. దీంతో అధికారులు, వారికి మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. ఘటనా స్థలాన్ని పరిశీలించేందుకు వెళ్లిన విద్యుత్ శాఖ సీఎండీని బాధితులు, స్థానికులు అడ్డుకున్నారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. ప్రమాదంలో చనిపోయిన ఆరు కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆందోళనకు దిగారు. ప్రతి కుటుంబానికి రూ.కోటి చొప్పున నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో అక్కడ పోలీసులు భారీగా మోహరించారు.

# సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టాలి: -మంత్రి దామోదర్ రాజనర్సింహ.

**- సింగూర్ ప్రాజెక్టు పై అధికారులతో సమీక్ష.**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనుల లో వేగం పెంచాలి.**

**జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష.**

**సి ఎస్ ఆర్ నిధులతో చేపట్టిన పనులు వేగంగా పూర్తి చేయాలి.**

**జిల్లాలో ఎక్కడ ఎరువుల కొరత రాకుండా చర్యలు చేపట్టాలి.**



సత్యమేవ జయతే -సంగారెడ్డి జిల్లాలో పడుతున్న భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా అవసరమైన అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,అధికారులను ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్లో సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇండ్లు సింగూరు ప్రాజెక్టు నుండి సాగునీటి సరఫరా, ప్రాజెక్టు భద్రత ఏర్పాట్లు , వరద ఉధృతి, జిల్లాలో ఎరువుల సరఫరా, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల పై , లో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లతో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ, సమీక్ష నిర్వహించారు .

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... జిల్లాలో డెంగ్యూ ,మలేరియా, ఇతర సీజనల్ వ్యాధులు , విష జ్వరాలు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పంచాయతీరాజ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని మంత్రి ఆదేశించారు. ముందు జాగ్రత్తగా ప్రతి శుక్రవారం జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో గ్రామాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఏఎన్ఎంలో సమన్వయంతో పంచాయతీ మల్టీపర్పస్ సిబ్బందితో గ్రామంలో అవసరమైన పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. దోమల ద్వారా డెంగ్యూ ,చికెన్ గున్యా ,మలేరియా లాంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్తగా జిల్లాలోని 632 గ్రామపంచాయతీలో పెద్ద పంచాయతీలు చిన్న గ్రామాలు అన్న తేడా లేకుండా,అన్ని హ్యాబిటేషన్లలో ఫాగింగ్ చేపట్టాలన్నారు.

జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపీవోలు పంచాయతీ కార్యదర్శులు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ గ్రామాలలో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు .బాధితులకు తక్షణ వైద్య సాయం అందించేలా మందులు, డాక్టర్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని వైద్యశాఖ అధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. ప్రతి వారం ఏఎన్ఎంలు పంచాయతీ కార్యదర్శులు గత 15 రోజులకు సంబంధించి ఆయా గ్రామాలలో వ్యాధుల బారిన పడిన ప్రజల వివరాలను సంబంధించిన రిపోర్టులను మండల స్థాయి అధికారుల ద్వారా జిల్లా స్థాయికి పంపాలని సూచించారు.సింగూరు డ్యాం మరమత్తులపై ఎన్ డి ఎస్ ఏ నివేదికపై ఉన్నత స్థాయి కమిటీ నియమకానికి మంత్రి ఆదేశం.

సింగూరు డ్యాం మరమ్మత్తుల సమయంలో నీటి నిలువపై ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని ఇరిగేషన్ అధికారులను మంత్రి ఆదేశించారు. డ్యాం మరమ్మతులకు %జుబీజ% స్థాయిలో క్షేత్రస్థాయి లో పర్యటించి అవసరమైన డిపిఆర్ లను సిద్ధం చేసి ప్రభుత్వానికి వెంటనే నివేదికను సమర్పించాలని మంత్రి ఆదేశించారు. సింగూర్ డ్యాం మరమ్మతులు చేయడంలో గత పదేళ్ల నిర్లక్ష్యం చేశారు.

సింగూరు డ్యాం భద్రతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సింగూరు డ్యాం కు శాశ్వత మరమ్మత్తులు చేసేందుకు ప్రభుత్వం ఎంతటి ఖర్చుకైనా సిద్ధంగా ఉందని తెలిపారు. సింగూర్ డ్యాం పరిరక్షణకు దేశంలో అత్యున్నత స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించేందుకు అవసరమైన డి పి ఆర్ లను సిద్ధం చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.సింగూర్ డ్యాం పై ఒత్తిడి తగ్గించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని మంత్రి ఆదేశించారు. సింగూర్ కాలువల లైనింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. రైతులకు సకాలంలో సింగూర్ డ్యాం నుండి సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలి. పెద్దారెడ్డిపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం సర్వే పనులు త్వరగా పూర్తిచేసి డి పి ఆర్ నివేదికను ప్రభుత్వానికి అందించాలని జిల్లా స్థాయి సమీక్ష సమావేశం లో ఇరిగేషన్ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు

జిల్లాలో 16559 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించారు. అందులో 14,391 ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. క్షేత్రస్థాయిలో అన్ని నియోజకవర్గాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం శర వేగంగా జరుగుతుందని మంత్రికి వెల్లడించిన హౌసింగ్ శాఖ అధికారులు.

జిల్లాలో ఇప్పటివరకు బేస్మెంట్ లెవల్ పూర్తి చేసిన లబ్ధిదారులు 2996, వీరిలో 2435 మందికి లక్ష రూపాయల చొప్పున అందించామన్నారు. గ్రౌండ్ లెవెల్ ఇందిరమ్మ ఇళ్లను పూర్తిచేసిన లబ్ధిదారులు 224 , వీరికి 150 మందికి 3 కోట్ల రూపాయలు అందించామన్నారు. స్లాబ్ లెవెల్ పూర్తి చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు 87 మందిలో 66 మంది లబ్ధిదారులకు రెండు కోట్ల 64 లక్షల రూపాయలను అందించామని మంత్రి కి హౌసింగ్ శాఖ అధికారులు వివరించారు.మిగిలిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మించుకునేందుకు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టాలని హౌసింగ్ శాఖ అధికారులను ఆదేశించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.ఆర్ అండ్ బి శాఖపై సమీక్షించిన ఎంత్రి దామోదర్ రాజనర్సింహ.... జిల్లాలో చేపట్టిన పనుల వివరాలను వెంటనే సమర్పించాలని మంత్రి ఆర్ అండ్ బి శాఖ అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతి, పెండింగ్ పనుల వివరాలు, కాంట్రాక్టర్లు చేసిన పనులు వివరాలు అందించాలని ఆదేశించిన మంత్రి.

జిల్లాలో మారుమూల గిరిజన తండాలను అనుసంధానం చేసే రోడ్డు మార్గాలను నిర్మించాలని శాఖ అధికారులను ఆదేశించారు.

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను వెంటనే యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. హెచ్ ఏ ఎం లో మంజూరైన రోడ్ల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించేలా డిపి ఆర్ ల ను లను సిద్ధం చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆర్ అండ్ బి శాఖ అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన పనులు వెంటనే పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

అంగన్వాడి భవనాల నిర్మాణం, పరమత్తులు, గ్రామపంచాయతీ భవనాలు, ప్రాథమిక ఆరోగ్య భవనాల నిర్మాణాలను, ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన పనులు మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలని మంత్రి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఆదేశించారు.సెప్టెంబర్ లోగా నర్సింగ్ కళాశాల పనులు పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

ఎరువుల కొరతా రాకుండా అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలి: జిల్లాలో ఎక్కడ కూడా ఎరువుల కొరతా రాకుండా వ్యవసాయ శాఖ మార్కెటింగ్ మార్క్ఫెడ్ శాఖల అధికారులు అవసరమైన అన్ని జాగ్రత్తలు చేపట్టాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు ఆదేశించారు ఎరువుల ఎక్కడ ఏ ఎరువులకు డిమాండ్ ఉందో అక్కడికి సకాలంలో ఎరువులు చేర్చేలా అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఏఈవోలు ఏవోలు ఏడీఏలు ప్రతిరోజు తమ పరిధిలో నీ ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తూ ఎరువులు పక్కదారి పట్టకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్కు సరిపడా ఎరువులు నిల్వ ఉంచేలా ,జిల్లాలో ఎక్కడా కొరత సమస్య తలెత్తకుండా అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు రోడ్ల నిర్మాణ పనులు విద్యాసంస్థల నిర్మాణం పనులలో వేగం పెంచాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారుల ఆదేశించారు. జిల్లాలో ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ టీ జి ఎం ఐ డి సి , ఈ డబ్ల్యూ ఐ డి సి, శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పై మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులు నిర్ణీత సమయానికి పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సిఎస్ఆర్ నిధులతో ప్రైవేట్ కంపెనీలు జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను పై మంత్రి ఆరా తీశారు. సిఎస్ఆర్ నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలన్నారు .స్థానిక అవసరాలను విద్యా వైద్య సౌకర్యాలు మెరుగు కోసం సిఎస్ఆర్ నిధులను వెచ్చించాలని మంత్రి ఆదేశించారు.

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జిల్లా ప్రాంతీయ ఆసుపత్రులలో మౌలిక వసతుల మెరుగు కోసం సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చే పనులు చేపట్టేలా అవసరమైన ప్రణాళికల రూపొందించాలని ఇప్పటికే ప్రారంభించా పనులు సకాలంలో పూర్తయిల చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో సి పి ఓ బాలశౌరి , తుల్జా నాయక్ , వెంకటేశ్వర్లు , గోవింద్ రామ్ , పంచాయతీ రాజ్ అధికారులు, ,నాగ నిర్మల , , సంగారెడ్డి ,సాయి బాబా మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి,%పబ్లిక్ హెల్త్, మార్క్ఫెడ్,సింగ్, %ఎపిహెచ్, రాజు-%మిషన్ భగీరథ, %రాజు ఎ జుజు- %ఇరిగేషన్ తదితరులు హాజరయ్యారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సత్యమేవ జయతే -సంగారెడ్డిసంగారెడ్డి నియోజకవర్గంలోని వివిధ మండలాలు గ్రామాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు.... మొత్తం 67 సీఎంఆర్ఎఫ్ చెక్కులు వాటి విలువ రూ.1719000 రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు.. రూపాయలు 3000/- జరిమానా విధిస్తూ తీర్పునిచ్చిన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ %డ% సెషన్స్ జడ్జ్ భవానీ చంద్ర

**- నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



సత్యమేవ జయతే -సంగారెడ్డి నేరం సంఖ్య: 161/2020 యు/సెక్షన్లు 302, 379 ఐపిసి, సంగారెడ్డి పోలీసు స్టేషన్: ఫిర్యాది కె. రమేష్, లలిత ప్రింటింగ్ ప్రెస్ యజమాని తన షాప్ ముందు గుర్తు తెలియని మృతదేహం ఉందని దర రిత్య చర్య తీసుకోవాలని ఫిర్యాదు రాగా అప్పటి యస్.హెచ్.ఒ/ ఇన్వెస్టిగేషన్ అధికారి వెంకటేశం, ఇన్స్పెక్టర్ సంగారెడ్డి టౌన్ పోలీసు స్టేషన్, కేసు నమోదు చేసి, దర్యాప్తులో తెలిసిన ఏమనగా మృతుడు ఉత్తమ రామ యాదే మరియు నిందితుడు సంజయ్ కాంబ్లే లు ఇద్దరు తోడి అల్లుళ్లు, కూలి పని చేసుకొని జీవిస్తున్నారు, ఉత్తమ రామ యాదే సికింద్రాబాద్లో ఒక గుడిసు దగ్గర బాబాయితో నేర్పుకున్నాడని, ఇంట్లో ఖర్చులకు డబ్బులు ఇవ్వడం లేదని కోపంతో తేదీ: 05-07-2020 నాడు రాత్రి కొత్త బస్టాండ్ సమీపంలో గల లలిత ప్రింటింగ్ ప్రెస్ ముందు బండరాయితో తలపై కొట్టి చంపినట్లు తేలింది, రమేష్ ఇన్స్పెక్టర్, పూర్తి సాక్షాధారాలతో నిందితున్ని కోర్టులో ప్రవేశపెట్టగా, కేసు పూర్వపరాలను విన్న గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ %డ% సెషన్స్ జడ్జ్ భవానీ చంద్ర. నిందితునికి జీవిత ఖైదు, 3000/- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

నిందితుని వివరాలు: సంజయ్ లక్ష్మణ్ కాంబ్లే, సంజయ్ కాంబ్లే , సంజు కాంబ్లే తండ్రి లక్ష్మణ్ కాంబ్లే, వయసు: 38 సంవత్సరాలు, వృత్తి: కూలిపని, నివాసం: లాహెరావ్ తాలూకా, నాందేడ్ జిల్లా, మహారాష్ట్ర.

నిందితునికి శిక్షపడేలా కృషి చేసిన అధికారులు అప్పటి యస్.హెచ్.ఒ/ ఇన్వెస్టిగేషన్ అధికారి డి. వెంకటేశం ఇన్స్పెక్టర్, ఇన్వెస్టిగేషన్ అధికారి బి.రమేష్ ఇన్స్పెక్టర్, పోలీసు స్టేషన్, ప్రస్తుత యస్.హెచ్.ఒ రమేష్ ఇన్స్పెక్టర్, పి.పి. టీ. శైలజ, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ రాజు, హెడ్ కానిస్టేబుల్, కోర్ట్ లైజనింగ్ అధికారి రాజశేఖర్, హెడ్ కానిస్టేబుల్, కె. సత్యనారాయణ ఎ.ఎస్ఐ. లను ఎస్పీ అభినందించారు.

# ఎక్కడ కూడా రైతులకు ఎరువుల కొరత ఉండకూడదు

సత్యమేవ జయతే- అదిలాబాద్"యూరియా , ఇతర ఎరువుల లభ్యత"పై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్య కార్యదర్శి రామకృష్ణ తో కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లా కలెక్టర్లు సిపి/ ఎస్పీ, డి ఏ ఓ, డి సి ఓ మార్కెటింగ్ ఆఫీసర్, జి ఎం డి ఐ సి సంబంధిత అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ రోజు వరకు 28,816 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో 1965 మెట్రిక్ టన్నుల యూరియా, మార్క్ఫెడ్, సొసైటీలు ప్రైవేట్ డీలర్ల వద్ద అందుబాటులో గలదు. రైతులు యూరియా అందుబాటు గురించి ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు.ఇంకొక ముఖ్య గమనిక ఏంటంటే యూరియాని ఎవరైనా గాని పక్క రాష్ట్రాలకు గాని వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు గాని వినియోగించినట్టు దృష్టికి వస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.కనుక తమ యొక్క పట్టా పాస్ బుక్ అనుగుణంగా మాత్రమే యూరియాని కొనుగోలు చేయాలని. యూరియాని ఒకేసారి కాకుండా, ధఫ దఫాలుగా వాడాల్సి ఉంటుంది కనుక, ఈ దఫా కు అవసరమైన యూరియా మాత్రమే కొనుగోలు చేయవలసిందిగా కోరారు., తర్వాత దఫాలకు అవసరమైన యూరియాను రైతులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని జిల్లాలో ఎలాంటి యూరియా కొరతలేదు కనుక రైతులు తమ సమీపంలో గల ప్రాథమిక సహకార సంఘానికి గాని, తమ మండలంలోని ప్రైవేట్ ఎరువుల దుకాణం వద్ద గాని యూరియాని తీసుకొని అవసరం మేరకే వాడాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాలో ఈ రోజు వరకు యూరియా ముగింపు నిల్వలు ప్రైవేట్ దుకాణాలలో 241.775 మెట్రిక్ టన్నులు ఉండగా %జుఖుఎం% లలో 120.376 మెట్రిక్ టన్నులు ఉండడం జరిగింది.జిల్లాలో అధిక వర్షాలు కురిసిన నేపథ్యంలో పంట ఎదుగుదల కొరకై నానో యూరియాను వాడాలని జిల్లా రైతాంగానికి సూచనలు చేశారు.తదుపరి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు స్పష్టం చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయం నుండి వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్, సంచాలకులు గోపి తదితరులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఆయా జిల్లాలలో అందుబాటులో ఉన్న యూరియా ఎరువుల నిల్వలు, పంపిణీ తీరుతెన్నులను సమీక్షిస్తూ, కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. వ్యవసాయ, ఇతర శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను నియమించుకుని, ఎక్కడ కూడా యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని మంత్రి సూచించారు. ముందస్తుగానే రుతుపవనాలు ప్రవేశించి సమృద్ధిగా వర్షాలు కురుస్తుండడం వల్ల అన్ని రకాల పంటలను రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏకకాలంలో సాగు చేస్తున్నారని అన్నారు. దీంతో గత సంవత్సరంతో పోలిస్తే, ఈ సీజన్ లో ఇదే సమయానికి ఇప్పటికే లక్ష మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలను ఎక్కువ మొత్తంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. అయితే, అనేక కారణాల వల్ల కేంద్రం నుండి రాష్ట్ర అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు రాష్ట్రానికి రావడం లేదని, కనీసం 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇంకనూ రావాల్సి ఉందని మంత్రి వివరించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అందుబాటులో ఉన్న ఎరువులను, ప్రత్యేకించి యూరియా నిల్వలను సజావుగా పంపిణీ జరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు హితవు పలికారు. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. ప్రతి జిల్లాలోని ఆయా మండలాల వారీగా సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలను నిరంతరం పరిశీలన చేస్తూ, అవసరం ఉన్న ప్రాంతాలకు సర్దుబాటు చేయాలని సూచించారు. ఎక్కడ కూడా యూరియా స్టాక్ లేదనే అభద్రతా భావం రైతుల్లో నెలకొనకుండా, వారి అవసరాలకు సరిపడా యూరియాను అందించేలా అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. ఎరువుల స్టాక్ కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ, వారిలో నమ్మకాన్ని పెంపొందించాలని సూచించారు.



యూరియా అక్రమ రవాణా జరగకుండా, వ్యవసాయేతర అవసరాలకు వినియోగించకుండా కోళ్ల ఫారాలు, పేపర్ మిల్లులు, ఆయా పరిశ్రమలలో తనిఖీలు జరపాలని ఆదేశించారు. పొరుగు రాష్ట్రాలకు ఆనుకుని ఉన్న సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేకంగా చెక్ పోస్ట్ లను నెలకొల్పి, యూరియా ఎరువులు దారి మళ్లకుండా చూడాలన్నారు. అక్రమ రవాణా పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో పోలీసు శాఖ కూడా క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. అదే సమయంలో యూరియాను అవసరానికి మించి వినియోగించకుండా, ఒకేసారి ఏకమొత్తంలో యూరియా కొనుగోలు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి, జిల్లా సహకార శాఖ అధికారి మోహన్ సింగ్, మార్కెటింగ్ శాఖ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**కొండాపూర్ ఎస్సై కే. సోమేశ్వరి**



సత్యమేవ జయతే- కొండాపూర్వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాలలో ఏర్పాటు చేసే గణేష్ మండపాల ఏర్పాటుకు పోలీసు ముందస్తు సమాచారంతో పాటు https://policeportal.tspolice.gov.in లింక్ తో రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసుకోవాలని కొండాపూర్ ఎస్సై కే. సోమేశ్వరి ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన గణేష్ విగ్రహాలు పెట్టే ప్రతి ఒక నిర్వాహకులు ప్రతి ఒక గణేష్ మండప నిర్వాహకుల యొక్క గణేష్, మండపం వివరాలు అన్ని నమోదు చేసుకొని ఒక సెట్ జిరాక్స్ పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలన్నారు. సరైన సమాచారం ఇచ్చినచో మండపా లకు పోలీస్ వారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సరైన భద్రత ఏర్పాట్లు చేయడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ సకాలంలో పూర్తి సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు.

## గజ్వేల్ లో యూరియా రాక్ పాయింట్ పునరుద్ధరించి రైతులకు కొరత లేకుండా వెంటనే యూరియా సరఫరా చేయాలని డిమాండ్.

### -బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి






సత్యమేవ జయతే -గజ్వేల్ గజ్వేల్ మండలం రాజీవ్ రహదారి రిమ్మనగూడా వద్ద వర్షాన్ని సైతం లెక్కచేయకుండా యూరియా కోసం యూరియాను వెంటనే రైతులకు అందించాలని బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాజీవ్ రహదారి
దిగ్బంధం చేసి ధర్నా నిర్వహించారు. ఈ నేపథ్యంలో రాజీవ్ రహదారి పై భారీగా వాహనాలు. నిలిచిపోయాయి
ప్రభుత్వం గజ్వేల్ లో యూరియా రాక్ పాయింట్ పునరుద్ధరించి రైతులకు కొరత లేకుండా వెంటనే యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రతాపరెడ్డి తమ డిమాండ్స్ ను ప్రభుత్వానికి తెలియజేశారు.
ప్రతాప్ రెడ్డి కామెంట్స్:
13 వేల గ్రామాల రైతులు పాసు బుక్కులతో యూరియా కోసం రోడ్లపై ఉన్నారు. గజ్వేల్ లో కేసీఆర్ ఉన్నప్పుడు మార్కెట్ యార్డులలో గోడౌన్ లు పెట్టి రాక్ పాయింట్ ద్వారా యూరియా అందించారు. రేవంత్ రెడ్డి గజ్వేల్ లో రాక్ పాయింట్ తీసేసారు.
పార్లమెంట్ లో కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారు. బిఆర్ఎస్ హయాం లో రైతు కు కావలసినవన్ని సకాలం లో ఇచ్చాం. రాక్ పాయింట్ ఓపెన్ చేయకపోతే వంటిమామిడి నుండి దుద్దేడ వరకు రోడ్డు దిగ్బంధం చేస్తాం. వంటా వార్పు కార్యక్రమం చేస్తాం. రాజీవ్ రహదారిపై వేల మంది రైతులతో రహదారి దిగ్బంధం చేస్తాం. అన్ని కెనాల్ లు ఓపెన్ చేసి రైతులకు పుష్కలంగా నీళ్లు అందించాలి. లేదంటే రైతులు నీకు సరైన గుణపాఠం చెప్తారు. ఈ ధర్నాలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్సీ యాదవ రెడ్డి гమెదక్ జిల్లా ఉమ్మడి డిసిసిబి డైరక్టర్ ములుగు మండల పీఏసీఎస్ ఛైర్మన్ బట్టు అంజిరెడ్డి మరియు నాయకులు బారాస రాష్ట్ర సమితి రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు జుబేర్ పాషా గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ గజ్వేల్ జెడ్పిటిసి పంగ మల్లేష్ గజ్వేల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెండే మధు. సిద్దిపేట జిల్లా యువజన విభాగం అధ్యక్షులు నాగరాజు కొండపాక జెడ్పిటిసి అనంతల ప్రశాంత్. కొండపాక మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ కొమ్ము నవీన్ కుమార్. మనోహర్ బాద్ ఎంపీపీ పురం రవి. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి దయాకర్ రెడ్డి కనకేష్ ముదిరాజ్ దాస చంద్రశేఖర్ మరియు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగారెడ్డి నుండి శంకర్పల్లి మాన్సాన్ పల్లి మీదుగా ముబారక్పూర్ బస్సును పున ప్రారంభించాలి

**సత్యమేవ జయతే -కొండాపూర్**

### శంకర్పల్లి టు మోమిన్పేట్ రూట్ లో మాన్సాన్ పల్లి బస్ స్టాప్ దగ్గర బస్ స్టేషన్ నిర్మించాలి

### చాలా రోజుల నుండి విద్యుత్ స్తంభాలు పాతవి తీసివేసి కొత్తవి వేయవలెను.




కొండాపూర్ మండలంలో మాన్సాన్ పల్లి గ్రామంలో సిపిఎం పార్టీ స్థానిక సమస్యలపై మండల కార్యదర్శి కే. రాజయ్య మాట్లాడుతూ శంకర్ పల్లి నుండి మాన్సాన్ పల్లి మీదుగా బస్సు వస్తుండేది ఈ మధ్యకాలంలో బస్సు రావడం లేదు హైదరాబాద్ శంకర్పల్లి సంగారెడ్డి వికారాబాద్ మోమినిపేట్ గ్రామాలకు వెళ్లడానికి మూడు నాలుగు కిలోమీటర్ల వరకు నడిచి బస్సును ఎక్కే పరిస్థితి ఉన్నది కాబట్టి మా గ్రామానికి వెంటనే బస్సు ప్రారంభించాలని అన్నారు మరియు గ్రామంలో గ్యాస్ సబ్సిడీ చాలామందికి రావట్లేదు కాబట్టి వెంటనే గ్యాస్ ను ఆన్లైన్లో ఎక్కించే విధంగా ప్రభుత్వాధికారులు చొరవ తీసుకొని ఆన్లైన్లో జరిగే విధంగా చూడాలి కరెంటు సబ్సిడీ చాలామందికి ఆన్లైన్ లో లేకపోవడం వలన ప్రభుత్వ సబ్సిడీ వెంటనే ఆన్లైన్ తెరిపించి ఆన్లైన్లో నమోదు చేయించాలని గ్రామంలో చాలా మంది వృద్ధులు వితంతులు పెన్షన్కు అర్హులైన వారు గ్రామాలలో చాలామంది ఉన్నారు అర్హులైతే ఎవరున్నారో వారిని వెంటనే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షాన గ్రామంలో ఉన్నటువంటి పెన్షన్కు అర్హులైతే ఎవరెవరు ఉన్నారో వారందరినీ చైతన్యం చేసి కలెక్టర్ మండల్ ఆఫీసుల ను ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాఘవేందర్ శీను నరేందర్ శ్రీశైలం అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి.

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు




సత్యమేవ జయతే- మెదక్రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం లక్షా 13 వేల కోట్ల వ్యయంరైతులు ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలిపరిశ్రమలకు యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు
యూరియా, ఎరువుల లభ్యత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మలవానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.
సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మెదక్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుండి ఎస్పీ డి.వి శ్రీనివాసరావు డిఆర్ఓ భుజంగరావు, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు..
ఈ వీసీ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు.
మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ , రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని, యూరియా కోసం రైతులు గంటల సమయం లైన్ లో నిలబడటం వల్ల కొంత అసంతృప్తి చెందుతున్నారని మంత్రి తెలిపారు. రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు.
ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు.యూరియా సరఫరా పై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు.
సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం నువ్వంటే కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కోరత ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు వ్యవసాయం కోసం కేటాయించిన పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కొంత సమాచారం అందించిందని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు. జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు.జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు.
ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ వ్యవసాయ అధికారులతో సమీక్షించారు.ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. ఈ వీసీ లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డిలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు









సత్యమేవ జయతే-సంగారెడ్డి వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ .సర్దార్ సర్వయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవం పురస్కరించుకొని, సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసిన నూతన విగ్రహాన్ని సోమవారం తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాల వేసి జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సర్దార్ పాపన్న గారి పోరాటాలు, త్యాగాలు వెనకబడిన వర్గాల గౌరవాన్ని కాపాడటమే కాకుండా సామాజిక సమానత్వానికి మార్గదర్శకమయ్యాయని అన్నారు. ఆయన జయంతిని రాష్ట్ర స్థాయి వేడుకలుగా జరపడం గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టి జి ఐ ఐ సి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి, సంగారెడ్డి నియోజకవర్గం శాసన సభ్యులు చింతా ప్రభాకర్ ,జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్,ఆగస్టు 18, (సత్యమేవ జయతే):-కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆసిం బేగం, నునవత్ శంకర్ , నునవత్ లక్ష్మణ్ నాయక్ గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కొరకు దరఖాస్తు చేసుకున్నారు. వారికి ఈరోజు తన నివాసం వద్ద లక్ష యాభైవేల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు..అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు..
ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...
సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత అండగా మారిందాన్నారు..ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రులు దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు.. పొంగుతున్న వాగులు...



సత్యమేవ జయతే - బాన్సువాడబాన్సువాడ మండలంలో రాత్రి కురిసిన భారీ వర్షానికి ఉప్పొంగి ప్రవహిస్తున్న సర్వపూర్ వాగు..మొండి సడక్-సర్వాపూర్ బ్రిడ్జి మీదుగా వరద నీరు ప్రవహిస్తుండడంతో బాన్సువాడ, కామారెడ్డికి నిలిచిపోయిన రాకపోకలు..ఉమ్మడి మెదక్ జిల్లాలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు..సింగూరు ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద..బిచ్కుంద మండలం శెట్లూరు వాగులో చిక్కుకున్న గొర్రెల కాపరులు..జలదిగ్బంధంలో సుమారు 500 గొర్రెలు, ముగ్గురు కాపరులు..నల్గొండలో బోరు బావి నుంచి పైకి ఉబికి వస్తున్న నీరు.

సత్యమేవ జయతే



## ఫ్రీ ప్రైమరి పీఎం విద్యను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలి. విద్యా బోధన బాధ్యతను అంగన్ వాడి టీచర్స్ కు హెల్పర్స్ కు అప్పచెప్పాలి... విద్య వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని వీరికి అదనంగా చెల్లించాలి... ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేట్ స్కూలు నడపడానికి అనుమతి ఇవ్వకూడదు... అదనపు పనులు రద్దు చేయాలి.. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని,కొత్త సెల్ ఫోన్లు ఇవ్వాలి ..సీఐటీయూ జిల్లా అధ్యక్షులు. ఆర్ మహిపాల్....





సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా... కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా సీఐటీయూ వికారాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియూ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు నర్సమ్మ అధ్యక్షతన ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్కు మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ , వెల్ఫేర్ యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం భారతీ, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ మాట్లాడుతూ ప్రీ పై మరి పీఎం విద్యను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలి. విద్య బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్కు హెల్పర్స్ కు ఇవ్వాలి. విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని వీరికి అదనంగా చెల్లించాలి. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రవేటు స్కూల్స్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదు. అదనపు పనులు రద్దు చేయాలి. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని గతంలో ఇచ్చిన సెల్ ఫోన్స్ మార్చి కొత్త సెల్ఫోన్లో ఇవ్వాలని, సీనియార్టీ కలిగిన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని పెండింగ్లో ఉన్న డబ్బులు ఇవ్వాలని, గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షల చొప్పున వెంటనే చెల్లించాలని, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 32 వేల జీతం పెంచాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల వరకు పెంచాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. అధికారుల వేధింపులు ఆపాలని, అదనపు పనిభరము రద్దు చేయాలని, బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలని, ఐసిడిఎస్ కు వ్యతిరేకంగా తీసుకొస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జీవలను వెంటనే రద్దు చేయాలని ఈ పాలకులకు డిమాండ్ చేస్తున్నాము. లేనిచో రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు సమ్మెలు నిర్వహిస్తామని అంగన్ వాడి యూనియన్ తరపున ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసమ్మ భారతి లక్ష్మి మంజుల వనజ బేబీ రేణుక వసంత పుష్ప అమృత పెంటమ్మ విజయ లక్ష్మీ, అండాలు నిర్మల కవిత యాదమ్మ నవనీత టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి నులిపురుగుల నిర్మూలన మాత్రలను మ్రింగించే కార్యక్రమని పరిశీలించిన జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ సంధ్య..



సత్యమేవ జయతే – గుమ్మడిదల గుమ్మడిదల మండలంలోని కానుకుంట, కొత్తపల్లి, నల్లవల్లి, మూడు సబ్ సెంటర్ల పరిధిలో ఉన్నటువంటి గ్రామాలలో ఇంటింటికి వెళ్లి నులిపురుగుల నిర్మూలన మాత్రలను మ్రింగించే కార్యక్రమాన్ని సోమవారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సంధ్య ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా నులిపురుగుల నివారణ మందులను ప్రతి ఇంటింటికి వెళ్లి మృంగిస్తున్నారా లేదా అని ఆయా గ్రామాల ఇండ్ల వద్దకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్య మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా చేపట్టినటువంటి జాతీయ ఫైలేరియా నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ద్వారా ప్రతి గుడిసె పెంకుటిల్లు భవనాలల్లో నివసిస్తున్నటువంటి వారికి ప్రత్యక్షంగా మాత్రలను ఇచ్చి మ్రింగించే కార్యక్రమం సవ్యంగా నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్దకు వచ్చిన అంగన్వాడి టీచర్స్, ఆశలకు సహకరించి రెండు సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరూ వేసుకోవచ్చు అన్నారు. ఫైలేరియా నులిపురుగుల వ్యాధిని రాకుండా తరిమి కొట్టాలన్న మంచి సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫైలేరియా నులుపురుగుల వ్యాధిని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కానుకుంట డాక్టర్ సలహాలు సూచనలు పాటిస్తూ వారికి సహకరించాలని సూచించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నటువంటి సౌకర్యాలను పరిశీలించి వారికి మరిన్ని మెరుగైన సౌకర్యాలను కల్పించే విధంగా ఉన్నత అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రతిమ, నర్సింగ్ ఆఫీసర్ స్వర్ణలత, ఎంపి హెచ్ఈఓ వై దుష్యంత్ రావు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతి అవార్డు గ్రహీత విజయ్ కుమార్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ మండలంలో అన్ని గ్రామాల సమస్యల పై తహసిల్దార్ గారికి వినతి..

### - బీఎస్పీ పార్టీ అసెంబ్లీ అధ్యక్షుడు నడిమింటి దావీదు



సత్యమేవ జయతే – కొండాపూర్ కొండాపూర్ : కొండాపూర్ మండలంలో అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు గురించి మరియు అన్ని గ్రామాల్లో పారిశుధ్యం గురించి మరియు మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లు గురించి ఈరోజు కొండాపూర్ ప్రజావాణిలో ఇట్టి సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇందులో పాల్గొనిన వారు బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు నడిమింటి దావీదు, టీజేఎస్ యువజన అధ్యక్షులు డి పాండు, టీజేఎస్ మండల అధ్యక్షులు టి మల్లేశం మరియు సతీష్ గారు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ-అంబేద్కర్ స్ఫూర్తితో మనువాదాన్ని, మతోన్మాదాన్ని అంతం చేస్తాం-!!

### - జైభారత్ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఖదిజ్ఞాసి విజయవిహారం రమణమూర్తి

### సత్యమేవ జయతే - జోగిపేట్



జోగిపేట్ : అంబేద్కర్, గాంధీజీల ఆశయాలపై విషం చిమ్ముతున్న మతోన్మాదులను, మనువాదులను ఎదుర్కొనేందుకు జైభారత్ ఉద్యమం పనిచేస్తోందని జైభారత్ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఖదిజ్ఞాసి విజయవిహారం రమణమూర్తి అన్నారు.

ఆదివారం జోగిపేట పట్టణం మార్కెట్ యార్డ్ లో జరిగిన గాంధీ %-% అంబేద్కర్ల ఆశయాలు సాధిద్దాం! మనువాదాన్నీ, మతోన్మాదాన్నీ అంతం చేద్దాం!! పేరిట జైభారత్ సామాజిక విప్లవ రణభేరి ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా విచ్చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు దేశం ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్య మతోన్మాదం...మనువాదం అని అన్నారు. దేశాన్ని మతంపేరిట చీలకుండా ఉండేందుకు చివరివరకు పోరాటం చేసిన ఏకైక వ్యక్తి గాంధీజీ అని అన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా, కులనిర్మూలన కోసం జీవితాంతం ప్రతి సందర్భంలోను కులాంతర వివాహాలు జరగాలని కోరుకున్న వ్యక్తి గాంధీజీ అని అన్నారు. అంబేద్కరిస్టులుగా చెప్పుకునే మేధావులు గాంధీని కులవాదిగా ప్రచారం చేయడం దుర్మార్గమని...అబద్ధమని అన్నారు. గాంధీ అంబేద్కర్ల సమన్వయం ఈ దేశానికి అవసరమని అన్నారు. ఆర్ఎస్ఎస్ కి దేశ స్వాతంత్రానికి ఏం సంబంధం అని ప్రశ్నించారు. బ్రిటిషర్లకు తొత్తులుగా ఉన్న సంస్థ... హిందూ కోడ్ బిల్లుకు వ్యతిరేకంగా అడ్డంగా నిలబడిన సంస్థ ఆర్ఎస్ఎస్, గాంధీ హత్యకు కారణమైన సంస్థ ఆర్ఎస్ఎస్ అని అన్నారు. నిన్న ప్రధాని మోడీగారు ఎర్రకోటపై జెండా వందనం అనంతరం చేసిన ప్రసంగంలో స్వతంత్రపోరాట వీరుల త్యాగాలను కనీసం గుర్తుచేయకుండా, ఆర్ఎస్ఎస్ గురించి మాట్లాడటం విచారకరం అని అన్నారు. గాంధీ, అంబేద్కర్ల పట్ల సమాజంలో ఉన్న అబద్ధాల చీకటి గోడలను బద్దలుకొట్టడానికి, వాస్తవాలను ఉన్నది ఉన్నట్టుగా ప్రజలముందు పెట్టేందుకు జైభారత్ ఉద్యమం పనిచేస్తోందని అన్నారు.

అలాగే పూనా పాక్ట్ విషయంలో గాంధీజీ పట్ల ఎస్సీ సమాజంలో ఉన్న అపోహలను సంపూర్తిగా తొలగించేందుకు... గాంధీ, అంబేద్కర్ లు శత్రువులు కారు అనడానికి రణభేరి సభలు ఒక చరిత్రగా నిలుస్తాయని అన్నారు. గాంధీ చేసిన దీక్ష రిజర్వేషన్లకి వ్యతిరేకం కాదు.. కేవలం విడి నియోజకవర్గాలకు మాత్రమే వ్యతిరేకం అని అన్నారు. అలాగే విడి నియోజక వర్గాల ద్వారా కేంద్ర అసెంబ్లీ లో దళితుల సీట్లు 71 నుంచి 148కి పెరిగిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని అన్నారు.

ఈ సందర్భంగా రణభేరి రాష్ట్ర రీ ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ ఖదిజ్ఞాసి డాక్టర్ ముప్పారం ప్రకాశం మాట్లాడుతూ మనువాదానికి, మత విద్వేషానికి వ్యతిరేకంగా జైభారత్ సామాజిక విప్లవ రణభేరి పనిచేస్తోందని అన్నారు. అంబేద్కరిస్టులుగా చెప్పుకునేవారు తమ అస్తిత్వంకోసం గాంధీ పట్ల అబద్ధాలతో కూడిన అసత్యాలను ప్రచారం ప్రతిఒక్కరం ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి రజని మాట్లాడుతూ జాతీయోద్యమానికి వ్యతిరేకంగా... బ్రిటిషర్లకు అనుకూలంగా పనిచేసిన సంస్థ , రిజర్వేషన్లు వ్యతిరేకించే సంస్థ..ఆర్ఎస్ఎస్ అని అన్నారు. వీరి చరిత్ర బట్టబయలు చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా రణభేరి పేరిట 100 బహిరంగ సభలు నిర్వహిస్తున్నమని అన్నారు.

రణభేరి రాష్ట్ర రీ ఆర్గనైజింగ్ కమిటీ కో కన్వీనర్ ఖదిజ్ఞాసి జీవన్ జోయెల్ మాట్లాడుతూ రాజకీయ పార్టీల స్వార్థానికి ఎస్సీలు, బీసీలు, ఎస్టీలు ప్రతీఘాత విష శక్తుల పదాతి దళంగా మారవద్దు అని... సామాజిక విప్లవ సమర వీరులుగా పోరాడుతామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి లోక్ నాథ్, జైభారత్ జాతీయ ఉపాధ్యక్షులు ఖదిజ్ఞాసి వంశీ, జైభారత్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి ఖదిజ్ఞాసి రాజు, రాష్ట్ర నాయకులు మాతంగి చిరంజీవి, ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి గణేష్ గల్లా, జైహో రాష్ట్ర అధ్యక్షులు ఖదిజ్ఞాసి లక్ష్మేశ్వర్, బీసీ పోరాట వేదిక రాష్ట్ర నాయకులు లావణ్య సుదీర్, కొత్త ప్రభాకర్ గౌడ్, మాల మహానాడు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆందోల్ మల్లేషం, మానవ హక్కుల సంఘం రాష్ట్ర సభ్యులు పోలే నరేందర్, బీం సోల్జర్స్ రాష్ట్ర అధ్యక్షులు శేఖర్, సాహసం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముప్పారం పద్మారావ్, జై భారత్ సామాజిక విప్లవ రణభేరి అందోల్ నాయకులు తంపులూరి రమేష్, గంగపురం రాబర్ట్, అరేటి విజయ్, దుదగొండ శివ కుమార్, రెండ్లపల్లి రోహిత్, పల్లే కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# నేతాజీ నగర్ కాలనీలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



సత్యమేవ జయతే – శేరిలింగంపల్లి శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజక వర్గం గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ లో నేతా జీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఘనంగా జరుపుకున్నారు.

నేతాజీ నగర్ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని తెలంగాణ రాష్ట్ర బిసి ఐక్యవేదిక అధ్యక్షులు వీరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఖాసిం సార్ గుల్మోహర్ పార్క్ అధ్యక్షులు,

నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్,

బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, నేతాజీ నగర్ ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్,

రాయుడు యువజన సంఘం కార్యవర్గం కార్యకర్తలు మహిళా మణులు కాలనీ పెద్దలు అందరూ పాల్గొని సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలతో పూల మాలలతో సత్కరించి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. బేరి రామచంద్ర యాదవ్ తన సందేశంలో సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర సమరయోధులు గాంధీజీకి అండగా ఉంటూ అనేక కార్యక్రమాలలో పాల్గొని స్వాతంత్రం సంపాదించడం జరిగింది భారతదేశంలో మొట్టమొదట భారతీయ స్వాతంత్ర జండా ఎగరేసింది సుభాష్ చంద్రబోస్ గారి ఒకప్పుడు గాంధీ గారితో పోటీపడి కాంగ్రెస్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో పట్టాభి సీతారామ రావు గారిని ఓడించి కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపట్టడం జరిగింది కొన్ని కారణాలవల్ల నెహ్రూ మహాత్మా గాంధీ తో విభేదాలు ఏర్పడడంతో రాజీనామా చేసి ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొన్న ముఖ్యమని జర్మనీ జపాన్ విదేశాలను సందర్శించి ఆ క్రమంలో హిట్లర్ గారి నుండి కూడా స్వాతంత్ర సమరానికి మద్దతు పలకాలని యుద్ధ ఖైదీలుగా ఉన్న జపాన్లో జర్మనీలు భారతీయ సైనికులు నియకం చేసి ఆజాద్ హింద్ జై హింద్ అనే నినాదంతో మణిపూర్ లో జపాన్ సాయంతో భారతీయ స్వాతంత్ర జెండా ఎగరవేయడం కూడా జరిగింది. సుభాష్ చంద్రబోస్ యొక్క సేవలను ఆయనే త్యాగం పోరాటం చేసుకుంటూ ఒకవేళ బ్రతికి ఉండి భారతదేశానికి వస్తే ప్రధానమంత్రి అయ్యేవారు. అందరు జ్ఞాపక తెచ్చుకుంటూ ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు యువత కాలనీ పెద్దలు ముఖ్యంగా గుల్ మోర్ పార్క్ కాలనీ అధ్యక్షులు షేక్ కాసిం, భేరి రామచంద్ర యాదవ్, కె నరసింహా యాదవ్, ఆర్కే సాయన్న ముదిరాజ్, కాలనీ ఉపాధ్యక్షుడు రాయుడు, బాలరాజ్ సాగర్, డీజే భువన్, లవణాచారి, బేరి చంద్రశేఖర్ యాదవ్, మహిళా సోదరీమణులు మనీ మేఘాల,, కానీ పెద్దలు యువజన నాయకులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## పొంగి పొర్లుతున్న వాగులు.. మహారాష్ట్ర, తెలంగాణ మధ్య రాకపోకలు బంద్

సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో కుభీర్ మండలంలో చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు నిండి ప్రవహిస్తున్నాయి. దీంతో మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దులోని బెల్గాం తండా వద్ద లో లెవెల్ వంతెన కోత గురి కావడంతో దాని పైనుండి వరద నీరు ప్రవహిస్తోంది. ఈ కారణంగా మహారాష్ట్ర, తెలంగాణకు రాకపోకలు నిలిచిపోయాయి. వరదల వల్ల రహదారులు జలమయమయ్యాయి.

మండలంలోని బెల్గాం తండా వద్ద గల బ్రిడ్జి పై నుంచి వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. నిఘ్వా, గోడపూర్, మార్లగొండ, కుభీర్ నుంచి పార్డి బీ వెళ్లే రహదారిలో ఒర్రెలు, వాగులు నిండిపోయాయి. ఎంపీడీవో సాగర్ రెడ్డి, ఎంపీవో మోహన్ సింగ్, ఎస్సై కృష్ణారెడ్డి, తహసీల్దార్ శివరాజ్, అధికారుల బృందం బెల్గమ్ తండా వద్ద బ్రిడ్జిని సందర్శించి పరిశీలించి సూచికలు ఏర్పాటు చేశారు. అవతలి పక్క గ్రామాల ప్రజలకు బ్రిడ్జి పైనుంచి ఎవరు వెళ్లొద్దని సమాచారం అందించారు.

అన్ని గ్రామాల కార్యదర్శులకు అప్రమత్తంగా ఉండాలంటూ ఎంపీడీవో సాగర్ రెడ్డి ఎంపీవో మోహన్ సింగ్ అలర్ట్ చేశారు. పశువులను మేపేందుకు వెళ్లొద్దని, చేపలు పట్టేందుకు ఎవరు చెరువులు, వాగుల్లోకి వెళ్లవద్దని గ్రామాల్లో దండోరా వేయించాలని సూచించారు. వర్షాలు ఇంకా రెండు మూడు రోజులు కురుస్తున్నాయన్న వాతావరణ శాఖ సమాచారం మేరకు పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు. గ్రామాల్లో పాత ఇల్లు కూలిపోయినా, విద్యుత్ ప్రమాదాలు ఏవైనా జరిగిన వెంటనే సమాచారం చేరవేయాలన్నారు.

## భూమి విషయంలో దౌర్జన్యం.. ప్రాణహాని ఉందని బాధితుల ఆందోళన

సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : తమ సొంత భూమిని ఆక్రమించుకునేందుకు దౌర్జన్యానికి పాల్పడుతున్న వారి నుంచి తమకు ప్రాణహాని ఉందని మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం కేంద్రానికి చెందిన జనప అల్లిక అనే మహిళ ఆందోళన వ్యక్తం చేసింది. శివారు సర్వే నెంబర్ 213 లోని రెండు ఎకరాల తమ భూమికి సంబంధించి సోమవారం ఆమె కుటుంబ సభ్యులు, గ్రామస్థులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించి గోడును వెల్లబుచ్చుకుంది.

భూమికి సంబంధిన పత్రాలు, సాగు తామే చేసుకుంటున్నామని వెల్లడించారు. డబ్బుల కోసం మల్లమ్మ అనే మహిళతో కలిసి భూమయ్య అనే వ్యక్తి తమ భూమిని ఆక్రమించాలని చూస్తున్నాడని ఆరోపించారు. వారి నుంచి తమకు ప్రాణ హాని ఉందని వాపోయారు. వారికి స్థానిక నాయకులు కుర్మ నర్సయ్య, లంక లక్ష్మణ్ అండగా నిలిచి తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు.

భూమి గొడవకు సంబంధం లేని గ్రామ పెద్ద మనుషులు, మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్, స్థానికులు రత్నం లక్ష్మణ్, గోమాస సుధాకర్, కవితపై తప్పుడు ఆరోపణలు చేశారని వెల్లడించారు. రెండెకరాల భూమి తమ సొంతమని, ఎవరికీ సంబంధం లేదని స్పష్టం చేశారు. తమను బెదిరిస్తున్నారని వారి నుంచి రక్షణ కల్పించాలని రెవెన్యూ, పోలీసు అధికారులను ఆమె కోరారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి.. ప్రజావాణికి 45 ఫిర్యాదులు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి. వికారాబాద్ జిల్లాలో నిర్వహించిన ప్రజావాణి కి వచ్చే ప్రజా ఫిర్యాదు లను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 45 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ భూ సమస్య లు,ఇందిరమ్మ ఇల్లు ,ఎలక్ట్రిసిటీ , గ్రామ పంచాయతి , విద్యా శాఖ, ఆసరా పెన్షన్ లకు సంబందించి ఫిర్యాదు లు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.జిల్లా అదికారులనుద్దేశించి జిల్లా లో జరిగే స్కూల్స్ పెయిన్ టింగ్ పనులు , మైనర్ రిపేర్ పనులు, బయో మెట్రిక్ అటెండెన్స్, ప్యాడి ప్రోక్యూర్ మెంట్, విద్యుత్తు పలు అంశాల పై సంబంధిత అధికారులతో అరా తీశారు. బయో మెట్రిక్ అటెండెన్స్ వంద శాతం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి , డి ఆర్ ఓ మంగీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎ ఓ పర్వీన బేగం, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు..

# రైతులకు సకాలంలో యూరియా అందేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి






వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు..... సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా... సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి అదనపు కలెక్టర్ సుదీర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ , రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని, యూరియా కోసం రైతులు గంటల సమయం లైన్ లో నిలబడటం వల్ల కొంత అసంతృప్తి చెందుతున్నారని మంత్రి తెలిపారు.

రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు.

యూరియా సరఫరా పై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు.

సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం వంటి కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కొరత ఉందని అన్నారు.

యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ లు ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు.

మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు.వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని ఆకస్మిక తనిఖీ చేయాలని, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఎపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు.

వీడియో కాన్ఫరెన్సు లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లా లో ఆగష్టు నెలకు సంబంధించి 11,200 మెట్రిక్ టన్నుల యూరియా ఉందని, ఇప్పటివరకు 4250 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించడం జరిగిందని, వరి నాట్లు వేసే దశలో ఉన్నది, ఈ నెల చివరి నాటికి రైతులకు మొదటి దఫా యూరియ అందుబాటులో ఉందని, జిల్లా లో టాస్క్ పోర్సు బృందాలను ఏర్పాటు చేస్తామని , నానో యూరియ వాడకం పై రైతులకు అవగాహనా కలిపిస్తామని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్సు లో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, వ్యవసాయ అధికారి రాజా రత్నం, జనరల్ మేనేజర్ మహేశ్వర్, మార్కెటింగ్ అధికారి సారంగా పాణి , సంబంధిత అధికారులు తదితరలు పాల్గొన్నారు..

## ఘనంగా అవధూత గిరి మహారాజ్ జన్మదిన వేడుకలు





సత్యమేవ జయతే జహీరాబాద్ ఆగస్టు 18జహీరాబాద్/ఝరాసంగం : బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ జన్మదిన సందర్భంగా ఉత్తర పీఠాధిపతి మహంత్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వాగత పూజ, గణపతి పూజ, శుభారంభ పూజ, వైదిక పాఠశాల విద్యార్థుల వేదమంత్రాల మధ్య గురుపాద పూజ, సుగంధ ద్రవ్యాలతో విశేష అర్చనలు, మంగళ హారతి నిర్వహించారు. భక్తులు స్వామిజీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిద్దేశ్వర నందగిరి మహారాజ్, మాతృశ్రీ అనసూయ మాత, నందినీ శ్రీగిరి మాత, కాంట్రాక్టర్ రాజు పాటిల్, ఎస్ రాములు ఏ లక్ష్మీనారాయణ వివిధ ప్రాంతాల మహిళా భక్తులు పాల్గొన్నారు.

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు.

### బహుజనుల ఆత్మ గౌరవానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్..

### ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజస్థాపన చేసిన ఆదర్శప్రాయుడు..

### బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్...

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్...

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా : వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.బహుజనుల ఆత్మ గౌరవానికి ప్రతీక అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సబ్బండ వర్గాల సమానత్వం, వారి సంక్షేమం కోసం ఎన లేని కృషి చేశారని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్. అన్నారు.సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశం హాలు నందు వెనుకబడిన తరగతుల శాఖ అధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్ గార్ల తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న 1650 లో జన్మించారని, తండ్రి మరణించగా తల్లి ఆదేశాలతో గౌడ కులవృత్తిని ఎంచుకొని జీవనం సాగిస్తూ భూస్వామ్య వ్యవస్థ పై తిరుగుబాటు చేసి తెలంగాణ గడ్డ పై దళిత బహుజన మైనారిటీలతో కలిసి ప్రజరాజ్యాన్ని నిర్మించారని అన్నారు. కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమసమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో నాటి కాలంలోనే పాపన్న గౌడ్ పోరాటం గొప్ప విషయమని అన్నారు. ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్య స్థాపన చేసిన సర్వాయి పాపన్న అందరికి అధర్శనీయుడని , బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమములో డి ఆర్ ఓ మగ్గి లాల్ , ఆర్, డి ఓ, బి సి వెల్ఫేర్ అధికారి ఉపేందర్ , జిల్లా అధికారులు , కార్యాలయ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు..

## కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చిగురుమామిడిలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు చిగురుమామిడి మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బండారుపల్లి చంద్రం, వివిధ కుల సంఘాలు, పలు పార్టీల నాయకులతో కలిసి సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి ఉత్సవంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి గౌడ్ మాట్లాడుతూ సామాన్య, మధ్యతరగతి గౌడ కుటుంబంలో పుట్టిన సర్దార్ సర్వాయి పాపన్న అప్పుడున్న మొగలాయి సామ్రాజ్యా అక్రమాలను, అన్యాయాలను చూసి నేను చనిపోయిన మంచిదే ఈ వ్యవస్థ మీద పోరాటం చేయాలనే పట్టుదలతో 12 మంది సైనికులతో పోరాటం ప్రారంభించి 12 వేల సైనికులను తయారు చేసుకుని చివరికి గోల్కొండ కోటను జయించి ఆరు నెలలు పరిపాలించన చరిత్ర సర్వాయి పాపన్నదన్నారు.

వారి పరిపాలనలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అప్పుడున్న పీడిత పన్నుల వ్యవస్థను రద్దు చేసినట్లు గుర్తు చేశారు. అప్పుడున్న బ్రిటిష్ అధికారులు సర్దార్ సర్వాయి పాపన్న వాడిన వస్తువులు, ఆయన విగ్రహం, చరిత్రను లండన్ మ్యూజియంలో ఇప్పటికీ భద్రపరిచినరన్నారు. నేటి యువత సర్వాయి పాపన్న ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

జయంతి వేడుకలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నాయకులు విజ్జగిరి ఏరుకొండ రమేష్, సదానందం, పూదరి వేణు, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు శ్రీ రామోజీ రాజకుమార్, మార్క రాజు, పరకాల కొండయ్య, వివిధ పార్టీల నాయకులు చిట్టి మల్ల రవీందర్ బెజ్జంకి లక్ష్మణ్ ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి చిట్టిమల్ల శ్రీనివాస్, ఎండీ సర్వర్ పాషా, పెసరి శ్రీనివాస్, తాళ్లపల్లి కుమార్, బుర్ర సమ్మయ్య, కక్కర్ల సంపత్, కూరెళ్ల కిషోర్, నోముల పరశురాములు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు. కాగా జయంతి వేడుకలను మండలంలోని కొండాపూర్, సుందరగిరి, బొమ్మనపల్లి, తదితర గ్రామాల్లో గౌడ కులస్తులు తాటి వనంలో ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహించారు.

### సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి.. కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి

సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : సామాజిక సమానత్వానికి కృషిచేసిన సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారుకలెక్టరేట్ ఆడిటోరియంలో సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న కుల వ్యవస్థ, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారని, సామాజిక సమానత్వం కోసం కృషి చేశారని అన్నారు. ఆయన విషయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ పాపన్న ఆనాటి మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే కాకుండా ప్రజలలో పోరాట పటిమ పై దశ, దిశ, నిర్దేశం చేశారని అన్నారు. సర్వాయి పాపన్న అట్టడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేశారని, కోటలు కట్టించారని, సాగునీటి మీద పోరాటం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ళ శ్రీనివాస్ గౌడ్ , రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల స్వామి గౌడ్, పట్టణ అధ్యక్షుడుదూలం అంజయ్య, రాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, బుర్ర ముత్తయ్యా గౌడ్, తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, మార్క్ రాజు గౌడ్, పురుషోత్తం ,ఆశిష్ గౌడ్, సాగర్ గౌడ్, అనిల్ గౌడ్ గనగోని సత్యం, బండారి గాయిత్రి, శరణ్య, ఉయ్యాల శ్రీనివాస్ , బైరీ రాజు గౌడ్, బీసీ సంఘం నాయకులు శ్రీధర్, నేరుమట్ల మల్లేశం పాల్గొన్నారు.

### ఇదేం వాన.. ఇదేం వరద..! ఆదిలాబాద్ జిల్లాను ముంచేసింది.. ఫర్నీచర్, తిండి గింజలు అన్నీ నీళ్ల పాలు.. ఈ బాధలు వర్ణనాతీతం !




సత్యమేవ జయతే -అదిలాబాద్ ఆదిలాబాద్ జిల్లా అల్లకల్లోలం అయిపోయింది. ఎప్పుడూ లేని వాన.. ఎన్నడూ చూడని వరద.. జిల్లాను ముంచేసింది. రోడ్లపై నదులు ప్రవహిస్తున్నాయి. ఊర్లన్నీ చెరువుల్లా మారిపోయాయి.

ఇళ్లలోకి వరద నీరు చేరుకుని ఇంట్లో ఫర్నీచర్, కూరగాయలు, బియ్యం, బట్టలూ.. ఇలా అన్నీ నీళ్ల పాలయ్యాయి. ఇంటా బయట మోకాలి ఎత్తు నీళ్లు చేరుకోవడంతో ఏం చేయాలో.. ఎటు పోవాలో అర్థం కాని పరిస్థితి వాళ్లది.

గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు అదిలాబాద్ జిల్లా అతలాకుతలం అయ్యింది. ఆదివారం రాత్రి నుంచి కురుస్తున్న కుండపోత వర్షానికి సోమవారం (ఆగస్టు 18) జిల్లా కేంద్రం సముద్రాన్ని తలపిస్తోంది. పట్టణంలో కాలనీలన్నీ జలమయం అయ్యాయి.

పట్టణంలోని దోబి కాలనిలో ఇండ్లలోకి భారీగా చేరిన వరదనీరు చేరుకుంది. వరదనీటిలో పర్నిచర్, తిండిగింజలు అన్నీ మునిగిపోయాయి. దీంతో నిత్యావసర వస్తువులకు ఇబ్బందులు పడుతున్నారు ప్రజలు. ఆహార పదార్థాలు వరద నీటిలో కూరుకుపోవడంతో ఆకలికి అలమటిస్తున్నారు. అదుకోవాలని అధికారులను కోరుతున్నారు.

మరోవైపు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలకు వాగులు, వంకలూ పొంగి పొర్లుతున్నాయి. ఉట్నూర్ మండల కేంద్రంలో ఎడతెరిప లేకుండా కురుస్తున్న వర్షాని శంభు మత్తడిగూడ ప్రాజెక్టు పొంగి ప్రవహిస్తోంది. రాకపోకలన్నీ నిలిచిపోయాయి.

### వినాయక మండపం ఏర్పాటుకు ముందస్తు సమాచారం తప్పనిసరి కోహీర్ సబ్-ఇన్స్పెక్టర్ నరేష్




సత్యమేవ జయతే జహీరాబాద్ ఆగస్టు 18 కోహీర్ మండలం పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన గణేష్ విగ్రహాలు పెట్టె ప్రతి ఒక నిర్వాహకులకు సోమవారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో కోహీర్ సబ్ -ఇన్స్పెక్టర్ నరేష్ ఒక ప్రకటనలో తెలిపిన ప్రకారం వివిధ గ్రామాలకు చెందిన చిన్ని పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక గణేష్ మండప నిర్వాహకులకు %జూశీశ్రీఱఎవజూశీతీఖశ్రీ.ంజూశీశ్రీఱఎవ.స్త్రశీజ .ఱఅ% లింక్ పై మీ యొక్క గణేష్,మండపం వివరాలు అన్ని దిగువనా తెలిపిన లింక్ లో నమోదు చేసుకొని ఒక సెట్ జిరాక్స్ పోలీస్ స్టేషన్ లో ఇవ్వగలరు మీరు సరైన సమాచారం ఇచ్చినచో ఇట్టి మండపలకు పోలీస్ వారు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సారైనా భద్రత ఏర్పాట్లు చేయడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరూ సకాలంలో పూర్తి సమాచారం ఇచ్చి సహకరించగలరు అని ఎస్ఐ నరేష్ తెలిపారు.

### మహిళా సంఘాల ఏర్పాటుకు శిక్షణ కార్యక్రమం మండల సమాఖ్య ఏపీఎం అనంతయ్య





సత్య మేవ జయతే మనూర్నారాయణఖేడ్ నియోజకవర్గంలో మనూర్ మండలం పరిధిలో మండల సమాఖ్య కార్యాలయంలో సోమవారం ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా ప్రభుత్వ ఆదేశానుసారంగా మండల సమాఖ్య ఏపీఎం అనంతయ్య సమక్షంలో కొత్త సంఘాల ఏర్పాటు గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది.అనంతరం మండల సమాఖ్య ఏపీఎం అనంతయ్య మాట్లాడుతూ... ముఖ్యంగా గ్రామాల్లో వృద్దుల సంఘాలు,దివ్యాంగుల,కిషోర బాలికల సంఘాలు ఏర్పాటు అవగాహన కల్పించడం జరిగింది. తదుపరి నూతన బాధ్యతలు స్వీకరించిన ఏపీఎం అనంతయ్య కు మండల సీసీలు,వీఓఏలు, అకౌంటెంట్ సంజీవ్, మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన గ్రామ సంఘానికి అయిదుగురు గ్రామ సంఘం పాలకవర్గం సభ్యులు, వివిధ గ్రామాలకు చెందిన విఓఏ లు, మండల సమాఖ్య అధ్యక్షులు,సీసీ లు, మండల సమాఖ్య అకౌంటెంట్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు వేమూరి రాధాకృష్ణ క్షమాపణలు చెప్పాలి : స్వేరోస్ నాయకులు

సత్యమేవ జయతే – హనుమకొండ హనుమకొండ : బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కేవలం దళితుల కోసమే పని చేయడంలేదని, కొందరివాడు కాదు.. అందరివాడని స్వేరోస్ స్టూడెంట్స్ యూనియన్(ఎస్ఎస్యూ) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్ అన్నారు. ప్రవీణ్ కుమార్‌ని ఆంధ్రజ్యోతి న్యూస్ ఛానల్ డిబేట్‌లో పాల్గొనమని చెప్పి ఏబీఎన్ న్యూస్ ఛానల్‌లో దళిత నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సోమవారం హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజీ జంక్షన్‌లో ఎస్ఎస్యూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుల,మతాలకు పార్టీలకతీతంగా ఎంతో మంది పేద విద్యార్థులకు బడుగు, బలహీన వర్గాలకు అగ్రవర్ణాల్లో పేదల ప్రయోజనాల కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకుడన్నారు. అలాంటి వ్యక్తిని దళిత నాయకుడు అనే ముద్ర వేయడాన్ని సిగ్గుచేటన్నారు. ఆంధ్రజ్యోతి మెయిన్ స్ట్రీమ్ మీడియా దళిత నాయకుడు అని అవమానిస్తున్న వేముల రాధాకృష్ణ తన మీడియా ద్వారా బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ నాయకులు చెట్టుపల్లి శివకుమార్, బన్నీ, వంశీ, శ్రావణ్, కృష్ణ ,రాజేష్, సురేష్, కిరణ్, మహేష్, రాకేష్, సుఖేష్, సిద్ధు, ముఖేష్ పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల బారులు.. కాంగ్రెస్ పాలనలో మళ్లీ మొదలైన కష్టాలు

సత్యమేవ జయతే – వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : కాంగ్రెస్ పాలనలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. ఒక్క యూరియా బస్తా కోసం గంటల కొద్ది లైన్‌లో నిలబడి కండ్లు కాయలు కాచేలా ఎదురు చూడాల్సిన దుస్థితి నెలకొంది. తాజాగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని అమ్మపురం రోడ్డులో ఉన్న పిఏసిఎస్ భవనం ఎదుట సోమవారం ఉదయం నుంచే రైతులు యూరియా కోసం పెద్ద సంఖ్యలో బారులు తీశారు. గంటల తరబడి వేచి ఉన్న రైతులకు కేవలం రెండు యూరియా బస్తాలు మాత్రమే ఇస్తూ ఒక నానో యూరియాతో లింక్ పెట్టి పంపిణీ చేయడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం వరకు వేచి చూసినా కేవలం రెండు బస్తాలు మాత్రమే దక్కడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని బట్టబయలు చేస్తోందని రైతులు వాపోయారు. ఆనాడు కాంగ్రెస్ పాలనలోనే యూరియా కోసం నానా ఇబ్బందులు పడ్డాం. ఇప్పుడు మళ్లీ అదే పరిస్థితి. రైతుల సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టించుకునే తీరు లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు పిఎసిఎస్ వద్దకు చేరుకొని పోలీసుల పహారాలో యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సమస్యలను పట్టించుకోకపోతే తీవ్ర ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, వెంకన్న, శ్రీనివాస్, లలిత, యాకు ఉప్పలమ్మ, వెంకటమ్మ, మహేందర్, ప్రశాంత్, ఉపేందర్ రెడ్డి, సురేష్, విశాల్ నాయక్, కృష్ణ, మధు, వీరాంజనేయులు, సుమంత్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ పట్టణ కేంద్రంలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : బీబీనగర్ పట్టణ కేంద్రంలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని మండల బీఆర్ఎస్ నాయకులు అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీబీనగర్ పట్టణ కేంద్రంలో రైల్వే ట్రాక్ పట్టణాన్ని రెండుగా విభజిస్తుందని ప్రభుత్వ కార్యాలయాలు, హాస్పిటల్స్, స్కూల్స్, ఇతర మార్కెట్ అవసరాలకు ప్రజలు రైల్వే స్టేషన్లో ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి ద్వారా ప్రయాణించాల్సి వస్తుందన్నారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఉపయోగించుకోవడంలో ప్రజలు మహిళలు, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైల్వే టికెట్ చెకింగ్ అధికారులు స్క్వాడ్ వచ్చినప్పుడు రైల్వే ట్రాక్ దాటుతున్న బీబీనగర్ వాసులకు ఫైన్లు వేస్తున్నారని వాపోయారు. పాదచారులు, వాహనదారులు ఇక్కడ నుండి అక్కడికి ప్రయాణించాలంటే (2) రెండు కిలోమీటర్లు దూరంలో రంగపురం వద్ద ఉన్న ఆర్ఓబి ( రైల్వే ఓవర్ బ్రిడ్జి) ద్వారా ప్రయాణించాల్సి వస్తుందన్నారు.

బైపాస్ రోడ్డు నుండి లేదా బ్రాహ్మణపల్లి రోడ్డు నుండి గాని విద్యార్థులు, వృద్ధులు సొంత వాహనం లేని వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి ప్రయాణికులు గ్రామాన్ని చేరుకోవాలంటే కాలినడకన రెండు కిలోమీటర్లు చుట్టూ తిరిగి చేరుకోవాల్సి వస్తుందన్నారు. పాత, కొత్త గ్రామానికి మధ్య రైల్వే అండర్ బ్రిడ్జి లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురువుతున్నారన్నారు.

పాత గ్రామానికి కొత్తగా ట్రాక్ అవతల ఏర్పడిన గ్రామానికి మధ్య అనువైన చోట రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని ప్రభుత్వానికి తగిన సిఫార్సులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు పిట్టల అశోక్ ముదిరాజ్, బిఆర్ యస్ నాయకు చెంగల్ వెంకటకిషన్ రావు, మల్లగారి శ్రీనివాస్, అమృతం శివ కుమార్, గుంటిపల్లి లక్ష్మీనారాయణ, దేవరకొండ శ్రీనివాస్, దేవరుప్పల పృథ్వీరాజ్, మహమ్మద్ మిట్టు, పేరబోయిన నరేష్, పొట్ట అంజి, మర్రి శ్రీకాంత్, ఉడుత మహేష్, గోరుకంటి శివకుమార్, వేముల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ నుంచి మెదక్‌కు టికెట్ రూ.100 .. స్పెషల్ లేకున్నా ఆర్టీసీ బాదుడు

సత్యమేవ జయతే – నర్సాపూర్ నర్సాపూర్ : ఓవైపు విపరీతమైన వర్షాలు కురిసి ప్రజల జీవనం అస్తవ్యస్తమవుతుంటే తెలంగాణ ఆర్టీసీ (%ు+ూ=ుజ%) మాత్రం ములిగే నక్క మీద తాటికాయ పడిందన్న చందంగా బస్సు టికెట్ చార్జీలు పెంచి ప్రయాణికులు నడ్డి విరుస్తుంది. సమయం లేదు, సందర్భం లేదు, ప్రత్యేక రోజంటూ లేదు. కానీ ప్రయాణికుల మీద అదనపు టికెట్ భారం మోపుతూ ఆర్టీసీ జేబులు నింపుకుంటుంది. వివరాల్లోకి వెళితే నర్సాపూర్ మున్సిపాలిటీ ఒకటవ వార్డు హనుమంతపూర్ గ్రామానికి చెందిన వెంకటేష్ అనే వ్యక్తి ప్రతిరోజు నర్సాపూర్ నుంచి మెదక్‌కు రూ.70 చార్జి చెల్లించి మెదక్ వెళ్తుంటాడు. రోజు మాదిరిగానే సోమవారం కూడా నర్సాపూర్ బస్‌స్టాప్‌లో నర్సాపూర్ డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సు ఎక్కి మెదక్ బయలుదేరాడు. కండక్టర్‌ను టికెట్ అడగగా ఆయన ఇచ్చిన టికెట్‌ను చూసి అవాక్కయ్యాడు. ప్రతిరోజు రూ.70 తీసుకుంటుండగా, ఈరోజు మాత్రం రూ.30 అదనంగా రూ.100 ఉండడంతో షాక్ తిన్నాడు. ఇదేంటని కండక్టర్‌ను ప్రశ్నించగా మాకేం తెలియదు సార్.. ఈరోజు స్పెషల్ అంట అని సమాధానం ఇచ్చాడు.

దేనికోసం స్పెషల్ అని ప్రయాణికుడు అడిగితే మాకేం తెలియదు సార్.. డిపో మేనేజర్‌ని అడగండి అంటూ నిర్లక్ష్యంగా జవాబు ఇచ్చాడని వెంకటేష్‌తో పాటు మిగతా ప్రయాణికులు వాపోయారు. ప్రయాణికుల పైన అదనపు భారం మోపుతూ ప్రభుత్వం నిలువు దోపిడి చేస్తుందని మండిపడ్డారు. ఈ విషయంపై డిపో మేనేజర్ సురేఖను వివరణ కోరగా స్పందించడం లేదు.

## గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా మా దృష్టికి తీసుకురండి : దౌల్తాబాద్ ఎస్ అరుణ్ కుమార్

సత్యమేవ జయతే – సిద్దిపేట సిద్దిపేట : వర్షాలు కురుస్తున్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దౌల్తాబాద్ ఎస్ఐ అరుణ్ కుమార్ ప్రజలకు సూచించారు. సోమవారం ఆయన పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతూ.. ప్రజలు అత్యవసర పరిస్థితులు ఉంటేనే బయటకు రావాలన్నారు. వర్షాల కారణంగా రైతులు, ప్రజలు విద్యుత్ స్తంభాలు, విద్యుత్ పరికరాలు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.

వాహనదారులు రోడ్డుపై అతివేగంగా ప్రయాణించవద్దని.. గ్రామాల్లో కల్వర్టులు, బ్రిడ్జిలు, పరిసర ప్రాంతాల్లో ఉండొద్దని హెచ్చరించారు. గ్రామాల్లో చాలామంది యువకులు చెరువులు, కుంటల్లో ఈత కోసం, చేపలు పట్టేందుకు వెళ్లవద్దని ఎస్ఐ సూచించారు. వర్షాలు కురుస్తున్నందున పాత ఇండ్లలో ఉండవద్దని.. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే 24 గంటలపాటు ప్రజలకు సేవ చేసేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎస్ఐ అరుణ్ కుమార్ స్పష్టం చేశారు.

భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొనడంతో రైతులు బయటకు వెళ్లవద్దని.. ముఖ్యంగా గొర్రెల కాపర్లు చెట్ల కింద ఉండవద్దని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళవద్దని పేర్కొన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తాము కూడా అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ ఇలాంటి సమస్యలు లేకుండా యుద్ధ ప్రాతిపదిక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై అరుణ్ కుమార్ వెల్లడించారు.

## రసాబసాగా మారిన సర్వాయి పాపన్న గౌడ్ జన్మదిన వేడుకలు

సత్యమేవ జయతే – హనుమకొండ హనుమకొండ : హనుమకొండ కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన సర్వాయి పాపన్న గౌడ్ జన్మదిన వేడుక రసాబసాగా మారింది. ప్రభుత్వం అధికారికంగా కార్యక్రమం చేయాలని ఆదేశించినప్పటికి వేడుకకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ రాకపోవడంపై బీసీ సంఘం నాయకులు బొనగాని యాదగిరి గౌడ్, కుడా మాజీ చైర్మెన్ సంఘంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్‌తో పాటు పలువురు అసహనం వ్యక్తం చేసారు. బీసీలను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పాపన్న జయంతి వేడుకులు(ఉదయం 9.30గంటల నుంచి 10.30గంటల వరకు సమయం ఇచ్చారు) నిర్వహించారు.

ఈ వేడుకకు జిల్లా రెవెన్యూ అధికారి వై.వి గణేష్‌తో పాటు అధికారులు, బీసీ సంఘాల నాయకులు, బీసీలు పాల్గొన్నారు. సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారికంగా కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించినప్పటికి జిల్లా కలెక్టర్ వేడుకకు ఎందుకు హాజరు కాలేదని అక్కడున్న అధికారులను నిలదీసారు. బీసీలు అంటే వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. వేడుకకు కలెక్టర్ రావల్సిందేనని పట్టుపట్టారు. దీంతో గొడువ ఎక్కువ అయ్యే పరిస్థితిని గమనించిన అధికారులు కలెక్టర్‌కు విషయం తెలియజేయడంతో కలెక్టర్ స్నేహ శబరీష్ సమావేశ మందిరానికి వచ్చి సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడంతో గొడువ సద్దుమనిగింది.

అనంతరం బీసీ సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుక అధికారికంగా చేపట్టాల్సిన కార్యక్రమేనని అన్నట్లు తెల్సింది. అయితే సోమవారం గ్రీవెన్స్ ఉన్నందున ప్రజలకు ఇబ్బంది కలుగరాదని ఉద్దేశంతో ఆలోగా కార్యక్రమం పూర్తి చేయాలని చెప్పడం జరిగిందని, ఏదైనా విషయం ఉంటే రాతపూర్వకంగా ఇవ్వండి అని కలెక్టర్ బీసీ సంఘాల నాయకులకు సూచించినట్లు సమాచారం.

## కల్వర్టుపై పారుతున్న వరద ఉధృతి.. రాకపోకలు నిలిపివేయాలని కలెక్టర్ ఆదేశాలు

సత్యమేవ జయతే – నారాయణపేట నారాయణపేట : నారాయణపేట జిల్లా మక్తల్ మండలం కర్ని గ్రామానికి వెళ్లే దారిలో కల్వర్టు పై పారుతున్న వరద నీటి ఉధృతి తగ్గే వరకు ప్రజల రాకపోకలను నిలిపి వేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కర్ని గ్రామానికి వెళ్లే దారిలో కల్వర్టుపై పారుతున్న వరద నీటి ప్రవాహాన్ని ఆమె పరిశీలించారు.

ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో కర్నీ గ్రామానికి ఎగువ ప్రాంతంలో ఉన్న టేకుల పల్లి, రుద్ర సముద్రం, గొల్ల పల్లి గ్రామాల చెరువులు నిండి అలుగు పారుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఆయా చెరువుల అలుగు నీరు కర్నీ గ్రామ కల్వర్టుపై కి చేరి మోకాళ్ల లోతు వరకు ఉధృతంగా పారుతోందని, ఇలాంటి సమయంలో ప్రజలు ప్రమాదకరంగా పయనించడం క్షేమం కాదని తెలిపారు.

కల్వర్టుకు రెండు వైపుల సిబ్బందిని ఉంచి ప్రజల రాకపోకలను నిలిపి వేయాలని ఎంపీడీవో రమేష్ ను ఆదేశించారు. విద్యార్థులు, వృద్ధులు వాగు దాటే ప్రయత్నం చేస్తుంటారని ఎట్టి పరిస్థితుల్లో అలా జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. అవసరమైన ప్రత్యామ్నయ చర్యలు చేపట్టాలని మక్తల్ తహసీల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో రమేష్‌కు సూచించారు. కలెక్టర్ వెంట ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ ఉన్నారు.

## బడుగుల ఆత్మగౌరవానికి ప్రతీక పాపన్న గౌడ్

సత్యమేవ జయతే – మునుగోడు మునుగోడు : తెలంగాణలోని బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మునుగోడు మాజీ ఎంపీపీ పోలగోని సత్యం అన్నారు. సోమవారం నల్లగొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా చౌరస్తాలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ..రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి ఎనలేనిదన్నారు. పేద, బడుగు బలహీనవర్గాలపై జరిగిన అన్యాయాల పైన పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు.

ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోటను జయించిన సర్దార్ సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్య గౌడ్, గురుజ నరసింహ గౌడ్, మాదగొని నరేందర్ గౌడ్, మారగోని అంజయ్య గౌడ్, బొడ్డు నాగరాజుగౌడ్, నకరికంటి యాదయ్య గౌడ్, గురిజ రామచంద్రం గౌడ్, గుంటోజు వెంకటాచారి, దేసిడి యాదయ్య గౌడ్, మాధగోని రాజేష్ గౌడ్, ఈదులకంటి కైలాస్ గౌడ్, అయితగోని విజయ్, పంతంగి స్వామి గౌడ్, పోలగోని ప్రకాష్ గౌడ్, జాజుల స్వామి గౌడ్, జాజుల సత్యనారాయణ గౌడ్, గజ్జెల బాలరాజు గౌడ్, ఐతగోని యాదయ్య గౌడ్, అనంత సాయి, పాలకూరీ సుఖేందర్, నాతి నరసింహ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అన్ని హంగులతో సిద్ధం చేయాలి - జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్

సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాలజోగులాంబ గద్వాల : జిల్లాలో రెండు పడక గదుల ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు కేటాయించేందుకు అన్ని హంగులతో వారం రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో సంబంధిత అధికారులతో డబుల్ బెడ్ రూమ్ పెండింగ్ పనుల పురోగతిపై సమీక్షించారు.

ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ మొదటి వారంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలను ప్రారంభించే విధంగా మిగిలి ఉన్న అన్ని పనులను పూర్తి చేయాలన్నారు. పట్టణంలోని దాదర్ పల్లి వద్ద నిర్మించిన 715 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించేందుకు విద్యుత్, నీటి కనెక్షన్లు, పెయింటింగ్ పనులలను పూర్తి చేయాలని ఆదేశించారు.

నిబంధనల ప్రకారం ఎంపిక ప్రక్రియ పునః పరిశీలించుకుని లబ్ధిదారుల మంజూరు ఉత్తర్వులను సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డీఈ కాశీనాథ్, ఈఈ పీఆర్ దామోదర్, విద్యుత్ శాఖ డీఈ తిరుపతిరావు, మున్సిపల్ కమిషనర్ దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కార్మికులకు కాలయాపన లేకుండా స్విఫ్ట్ డబ్బులు అందించాలి..

సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్లరాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ : సిరిసిల్లలోని పవర్లూమ్ అనుబంధ రంగాల కార్మికులకు ప్రభుత్వం నుండి రావాల్సిన స్క్రిఫ్టు డబ్బులు కాలయాపన లేకుండా వారి ఖాతాల్లో జమ చేయాలని పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద కార్మికులతో కలిసి సోమవారం ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టరేట్లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పవర్లూమ్ అనుబంధ రంగాలైన వార్పిన్ వై పని ఆసాములు, కండెలు చుట్టేవాళ్ళు, జాఫర్ స్వస్థ పరిశ్రమ అనుబంధ సంఘాల కార్మికులు ఈ పథకంలో చేరి మూడు సంవత్సరాలు అవుతుందన్నారు. ఈ పథకం కాలపరిమితి అయిపోయిన ప్రభుత్వం వారికి రావాల్సిన డబ్బులు చెల్లించడం లేదని వాపోయారు.

కాగా కార్మికులు జమ చేసిన డబ్బులు మాత్రమే జమ కావడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చేనేత జౌళి శాఖ అధికారులు మే నెలలోనే కార్మికులకు తృప్తి డబ్బులు అందిస్తామని ప్రకటించిన ఇప్పటివరకు కార్మికులు ఖాతాల్లో డబ్బులు జమ చేయలేదని మండిపడ్డారు. కొత్తగా ప్రారంభమయ్యే తృప్తి నేతన్న పొదుపు పథకానికి సంబంధించి జూన్ నెల నుండి కట్టుకునే అవకాశం కల్పించాలన్నారు. 2023 సంవత్సరం బతుకమ్మ చీరల వస్త్రానికి సంబంధించి సిరిసిల్ల పరిశ్రమ టెక్స్టైల్ పార్కులోని కార్మికులకు రావాల్సిన 10శాతం యారన్ సబ్సిడీ డబ్బులు వెంటనే అందించాలన్నారు. టెక్స్టైల్ పార్కులో ఉత్పత్తి అవుతున్న సోషల్ వెల్ఫేర్ ప్రభుత్వ ఆర్డర్ వస్త్రానికి కార్మికులకు కూలి గిట్టుబాటు అయ్యేలా రోజుకు కనీసం రూ.వెయ్యి వేతనం వచ్చే విధంగా కూలీ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో జిల్లా అధ్యక్షుడు కోడం రమణ, దేవదాస్, కూచన శంకర్, సిరిమల్లె సత్యం, బెజిగం సురేష్, ఎలిగేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులు ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలి.. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ

సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : ప్రమాదాలకు , అనారోగ్యానికి గురి కాకుండా పారిశుధ్య సిబ్బంది విధి నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏసీ) జే అరుణ శ్రీ సూచించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం పారిశుద్ధ్య సిబ్బందికి ఆమె రెయిన్ కోట్లను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది భద్రత కోసం అందజేసిన వ్యక్తిగత రక్షణ కిట్ ఉపయోగించడంతో పాటు వర్షంలో రెయిన్ కోట్లను కూడా తప్పనిసరిగా ధరించాలని అన్నారు.

నాణ్యత లో రాజీ పడకుండా గత%శీ%లోకంటే మన్నికైన రెయిన్ కోట్లను తెప్పించి పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. నగరంలో వర్షాలు విపరీతంగా కురుస్తున్న దృష్ట్యా అంటువ్యాదులు ప్రబలకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండి పారిశుద్ధ్య నిర్వహణ మరింత పకడ్బందీగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డీఈ శాంతి స్వరూప్ , సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ , సీనియర్ అసిస్టెంట్ శ్రీ పాల్, జూనియర్ అసిస్టెంట్ శంకర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న హెూంగార్డ్‌కు ఆర్థిక సాయం అందజేత

సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్లరాజన్న సిరిసిల్ల : అనారోగ్యంతో బాధపడుతున్న హెూంగార్డ్ శివకుమార్ కి జిల్లా పోలీస్ యంత్రాంగం అండగా నిలిచి ఆర్థిక సాయం అందించడం అభినందనీయమని ఎస్పీ మహేష్ బీ గీతే అన్నారు. జిల్లాలో హెూమ్ గార్డ్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో బాధపడుతున్న శివకుమార్ కి జిల్లా పోలీస్ యంత్రాంగం బాసటగా నిలిచి స్వచ్ఛందంగా రూ.55వేలు జమచేసి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బీ గితే చేతుల మీదుగా శివకుమార్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, తోటి సిబ్బంది ఆపదలో ఉన్నప్పుడు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు యాదగిరి, రమేష్, శివకుమార్ కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థినిలకు కలెక్టర్ ప్రశంస

సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్ (ఆదర్శ) మోడల్ స్కూల్ విద్యార్థినిలు స్నేహిత కార్యక్రమంలో భాగంగా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ రెస్పాండింగ్ ప్రాజెక్టును డాల్ ప్రాజెక్టును అటల్ టింకరింగ్ ల్యాబ్ లో రూపొందించారు. కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి ముందు ప్రాజెక్టును సోమవారం ప్రదర్శించగా, వారికి కొన్ని మార్పులను సూచిస్తూ మార్గదర్శనం చేశారు.

ప్రాజెక్టులో ముఖ్యంగా వాయిస్ రికార్డింగ్ ద్వారా గుడ్ టచ్ బాడ్ టచ్ కు సంబంధించిన విషయాలన్నిటిని నిక్షిప్తం చేయాలని బ్యాడ్ టచ్ చేసిన వారి వివరాలను నమోదు చేసుకునే విధంగా రూపొందించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లోని బాలురందరూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పట్ల అవగాహన కలిగి ఉండేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ ప్రాజెక్టు రూపొందించిన వైష్ణవి, అనుశ్రీ, గైడ్ టీచర్లు కొండల్ రెడ్డి పీజీటీ, ముక్తి ప్రసాద్ పీజీటీ, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ హార్జీత్ కౌర్ ను కలెక్టర్ అభినందించారు.

## 19 నుండి నిర్వహించే సీపీఐ మహాసభలను జయప్రదం చేయాలి.. సీపీఐ నియోజకవర్గ నాయకుడు రాములు

సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్ : సీపీఐ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబాస్ రాములు, కోటగిరి మండల కార్యదర్శి విఠల్ గౌడ్ పిలుపునిచ్చారు. కోటగిరి మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టబోయే తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభల పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఐ నిరంతరం పేదల పక్ష నిలబడి పోరాటం చేసే పార్టీని, పార్టీకి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న చరిత్ర ఉందని పేర్కొన్నారు.

దోపిడీ వర్గం ఉన్నంతవరకు సీపీఐ ఉంటుందని అన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని మహారాజా గార్డెన్ గాజుల రామారావు షాపూర్ నగర్ మండలంలో మహాసభలు 19 నుండి 22 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు జాతీయ నాయకుడు నారాయణ, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, మాజీ శాసన సభ్యులు చాడ వెంకటరెడ్డి పాల్గొంటారని చెప్పారు. కావున ఈ మహాసభలకు కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల గంగాధర్, ప్రసాద్, నీలి శంకర్, హైమద్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కష్టాలు.. రైతన్నలకు తప్పని తిప్పలు

సత్యమేవ జయతే – సిద్దిపేట సిద్దిపేట : ఓ వైపు విస్తారంగా వర్షాలు కురుస్తుంటే అన్నదాతకు యూరియా కోసం తిప్పలు తప్పడం లేదు. ఏ కేంద్రానికి లారీ లోడ్ వచ్చిందని తెలిసినా అక్కడికి రైతులు పరుగులు తీస్తున్నారు. పొద్దంతా పడిగాపులు గాసిన యూరియా దొరకకపోవడంతో రైతులు నిరాశ చెందుతున్నారు. ఉమ్మడి దౌల్తాబాద్. రాయపోల్ మండలాల్లో యూరియా కొరత తీవ్రంగా ఉంది. రెండు బస్తాల యూరియా కోసం రైతులు గంటల తరబడి షాపుల వద్ద వర్షంలో నిల్చున్నారు. అయినా యూరియా అందకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పంటలకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచడంలో వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు ప్రణాళికలు లేకపోవడం మూలంగా ఏర్పడిందని పలు గ్రామాల్లో రైతులు పేర్కొన్నారు. మూడు రోజులు సెలవులు ఉండటం వలన యూరియా అందుబాటులో లేకపోవడం వలన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు మండల కేంద్రానికి వచ్చి వర్షంలోనే క్యూలైన్ కట్టారు. ఎంత ఎదురుచూసినా యూరియా అందకపోవడంతో రైతులు ఆగ్రహంతో, అసహనంతో వారి స్వగ్రామాలకు వెళ్లిపోయారు.

అయినా కానీ వ్యవసాయ అధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని.. వ్యవసాయ అధికారులు టోకెన్లు ఎందుకు ఇస్తలేరని పలు గ్రామాల రైతులు ప్రశ్నించారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు యూరియా విక్రయించిన షాపుల వద్ద ఉండి టోకెన్లు ఇవ్వాలని పలు గ్రామాలు రైతులు పేర్కొంటున్నారు.

# గ్రంథాలయాలకు జవజీవాలు



గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలు. మారుతున్న కాలానుగుణంగా వాటిని ఆధునీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విజ్ఞానం కోసం గ్రంథాలయాలను ఆశ్రయించి ఎంతో మంది ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. పుస్తకం హస్తభూషణం అన్న రోజులు పోయాయి. గ్రంథాలయం ఇప్పుడు కంప్యూటర్లలోకి చేరింది. టాబ్లెట్, సెల్ ఫోన్‌లోకి అమరిపోయింది. కాని ఎంతమందికి అవి అందుబాటులో ఉన్నాయన్నది అనుమానమే. ప్రతి వ్యక్తికీ సొంతంగా ఇంటర్నెట్, కంప్యూటర్ దానికి కావలసిన హంగులు అన్ని సమకూర్చగలమా అనేది ప్రశ్న. డబ్బు కలిగినవాళ్ళ పిల్లలకే పూర్తిగా అందుబాటులోకి రాలేదు. ఇక మధ్యతరగతి, పేద పిల్లలకు అందుతుందనేది పగటి కలే. ఇంటర్‌నెట్‌లో పుస్తకం చదవడం కన్నా లైబ్రరీలకు వెళ్లి పుస్తకాలు చదివే సంస్కృతి నేర్పాలి. అయితే ప్రస్తుతం దేశంలో, ముఖ్యంగా యువతరంలో గ్రంథాయల స్ఫూర్తి లోపించినట్లు కనిపిస్తున్నది. ప్రభుత్వం గ్రంథాలయాలను పట్టించుకోవడం లేదు.

పాత పుస్తకాలకు రక్షణ లేదు. కొత్త పుస్తకాలు తెప్పించరు. ఒకవేళ తెప్పించినా 100%లో 30% నుండి 40% వరకు మాత్రమే కొత్త పుస్తకాలు అందుబాటులో ఉంటున్నాయి. తెప్పించిన పుస్తకాలలో వ్యాపారుల ఒత్తిడికి లొంగి అత్యంత ఉపయోగంలేని పుస్తకాలకే ఆర్డర్లు, ఈ పుస్తకాలను చూసే ఉద్యోగులు తగినంత మంది లేకపోవడంతో వాటిని చదువుకునే వారికి ఇవ్వడం కూడా తగ్గింది. గ్రంథాలయ సెస్ మాత్రం ప్రజల నుండి ఇంటింటి వసూలు చేయబడుతూనే ఉంది. అసలు ఈ విషయం ఇంటి పన్ను కట్టే ప్రజలకు తెలియడం లేదు. వారికి దగ్గరలో ఉన్న గ్రంథాలయాల్లో సరియైన వసతులు లేవు. ఏవో ఒకటి లేదా 2, 3 పేపర్లతో మాత్రమే సరిపెడుతున్నారు. ఇక కేంద్ర గ్రంథాలయాల్లో కొత్త కొత్త పుస్తకాలతో, కొత్త శాస్త్ర పరిజ్ఞానం ఉపయోగించే కంప్యూటరీకరణతో, అన్ని హంగులతో ఏర్పాటు చేసినా అవి సంపూర్ణంగా అభివృద్ధి చెందడం లేదు. అవి ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయి. ముఖ్యంగా సంవత్సరం సిలబస్ మారుతుంటే దానికి సంబంధించిన ప్రభుత్వ పుస్తకాలు ప్రింట్ కాక, అందుబాటులోకి రాక సామాన్య ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ప్రజలలో గ్రంథాలయాల ప్రాముఖ్యాన్ని తెలియజెప్పాలి. ఎక్కడో ఒక దగ్గర మీకు తెలిసిన గ్రంథాలయానికి వెళ్ళి చూడండి. వేలాది మంది విద్యార్థులు చెట్లకింద, నేల మీద కూర్చొని చదువుకుంటారు. ఎక్కువమంది ఇంట్లో చదువుకునే పరిస్థితి లేదు. సరియైన వసతులు లేవు. మంచి పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా? లేదా అనే ప్రశ్న ఒకటైతే అవి తెలుగుభాషలో దొరుకుతాయా అన్నది మరో ప్రశ్న? గ్రంథాలయాల్లో నూతనంగా ఏర్పడే మిత్రుల వల్ల కూడా మంచి ప్రయోజనం ఉంటుంది. కంప్యూటర్ వ్యవస్థ అభివృద్ధి చెందిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా గ్రంథాలయాలను అభివృద్ధి పరుచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. తెలుగు గ్రంథాలయాల ఉద్యమం ఓ చరిత్ర. తెలుగులో గ్రంథాలయాల కోసం ఉద్యమం నడిపిన ప్రముఖులలో గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య, అనంతరం ఉద్యమాన్ని ఉధృతి చేసి వ్యాప్తి చేసిన క్రియాశీలి వెలగ వెంకటప్పయ్య. దేశంలో అతి పురాతన గ్రంథాలయం. ఇలా గ్రంథాలయాలు విజ్ఞాన సముపార్జన, సంరక్షణ చేయాలనే దృక్పథం తెచ్చేందుకు ఈగ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయి. కందుకూరి వీరేశలింగం పంతులు చెప్పినట్టు చిరిగిన చొక్కానైనా తొడుక్కో ఒక మంచి పుస్తకం కొనుక్కో అని ఒక పుస్తకం నీకు కొన్ని వేల మంది వ్యక్తులకు సమానం కాబట్టి పుస్తక పఠనం అవసరం దానిని చిన్ననాటి నుండే పిల్లల్లో పెంపొందింపజేసినట్లయితే వారు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి తోడ్పడుతుంది. ఆ దిశగా అందరం ప్రయత్నం చేయాలి. గ్రంథాలయాలను మెరుగుపరుచుకుందాం. భావితరాల భవిష్యత్తు పునాది వేద్దాం. అపుడే నేటి యువత విజ్ఞానవంతులై రాష్ట్రానికి, దేశానికి, వారు కన్న తల్లిదండ్రులకు, మంచి పేరు తీసుకొస్తారు.

# దడ పుట్టిస్తున్న సైబర్ మోసాలు



నాణేనికి బొమ్మా బొరుసూ ఉన్నట్లుగానే సమాజంలో మంచీ చెడూ కూడా పక్కపక్కనే ఉంటాయి. ఏది మంచో, ఏది చెడో గుర్తించి మసలుకోవడంపైనే మన తెలివితేటలు ఆధారపడి ఉంటాయి. నానాటికీ కొత్త పుంతలు తొక్కుతున్న సాంకేతిక పరిజ్ఞానమూ ఇంతే. దీంతో ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో, అన్ని దుష్ప్రయోజనాలూ ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా పెచ్చుమీరుతున్న సైబర్ నేరాలకు ఈ సాంకేతిక పరిజ్ఞానమే ఆధారభూతమవుతోంది. కొత్తరకం పరిజ్ఞానాన్ని ఇట్టే అందిపుచ్చుకుని అవకాశాలు వెతుక్కోవడంలో భారతీయులు ముందుంటారు. మూడు దశాబ్దాల క్రితం సమాచార సాంకేతిక పరిజ్ఞానం కొత్తగా వెలుగుచూసినప్పుడు సంబంధిత కోర్సులను అందరికంటే ముందుగా అభ్యసించి అవకాశాలను వెతుక్కుంటూ పాశ్చాత్య దేశాల్లో పాగా వేసినవారిలో అగ్రగణ్యులు మనవాళ్లే. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాల్లో ఐటి రంగంలో భారతీయులు అగ్రస్థానాల్లో ఉండటానికి కారణం వారి ముందుచూపే. అయితే ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆసరా చేసుకుని మోసాలు చేయడంలోనూ మనవాళ్లు ఆరితేరిపోయారనేదే విచారించదగిన అంశం.

లింక్ పంపించి దాన్ని క్లిక్ చేస్తే కోట్ల రూపాయలు వచ్చి ఒళ్లో వాలతాయని నమ్మించి మోసం చేయడం, పిన్ నంబర్ చెబితే వెంటనే ఖాతాలో లక్షల రూపాయలు డిపాజిట్ చేస్తామంటూ బురిడీ కొట్టించడం పాత పద్ధతి. అమాయక జనాన్ని మోసం చేస్తే వచ్చే లాభం అంతంతమాత్రంగానే ఉంటుంది కాబట్టి, బాగా చదువుకున్నవారినే టార్గెట్ చేసుకుని, వలలోకి లాగి కోట్ల రూపాయలు కాజేస్తున్న సైబర్ నేరగాళ్ల ెడద ఇప్పుడు ఎక్కువైపోయింది. ఇటీవల భాగ్యనగరానికి చెందిన ఓ డాక్టర్‌ను ట్రేడింగ్ బిజినెస్ పేరిట సైబర్ నేరగాళ్లు బుట్టలో వేసుకుని, 34 విడతలుగా పదకొండు కోట్లకు పైనే తమ ఖాతాల్లోకి బదిలీ చేయించుకున్నారు. మరో సంఘటనలో ఓ వితంతు మహిళని ట్రాయ్ అధికారులమంటూ బెదిరించి ఐదున్నర కోట్ల రూపాయలు కొల్లగొట్టారు. ఈ రెండు సంఘటనల్లోనూ బాధితులు, మోసగాళ్లు భారతీయులే కావడం, పైగా విద్యాధికులే కావడం విశేషం. తాజాగా డిజిటల్ అరెస్టు పేరిట బెదిరింపులు ఎక్కువయ్యాయి. సైబర్ నేరగాళ్లు తమను తాము పోలీసులమనో, కోర్టు అధికారులమనో పరిచయం చేసుకుని నకిలీ అరెస్టు వారెంట్లు లేదా సమన్లు పంపించి బెదిరిస్తారు. ఆన్‌లైన్‌లో జరిమానా చెల్లిస్తే గండం గట్టెక్కవచ్చని నమ్మబలుకుతారు. ఈ తరహా డిజిటల్ అరెస్టులపై అవగాహన లేకపోవడంతో బాధితులు నిజమేనని నమ్మి మోసపోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ సైబర్ నేరగాళ్ల ఆగడాలు రానురాను పెచ్చుమీరుతున్నాయి. ఇటీవల ఒడిశాకు చెందిన ఓ రిటైర్డ్ డాక్టర్‌ను బురిడీ కొట్టించి కోటి రూపాయలు కాజేసిన నిందితుడు నిజామాబాద్‌లో పట్టుబడ్డాడు. మరో సంఘటనలో సైబర్ ముఠాలకు ఇతరుల వ్యక్తిగత సమాచారాన్ని చేరవేసి, పరోక్షంగా సైబర్ నేరాలకు సహకరిస్తున్న ఓ యువకుడిని నిర్మల్‌లో పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణలో సైబర్ నేరగాళ్లపై ఉక్కుపాదం మోపడంలో రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో అవిశ్రాంతంగా కృషి సలుపుతోంది. గత నెలలో రాష్ట్రంలో పలు నేరాలతో సంబంధం ఉన్న 48 మందిని అరెస్టు చేసి, కటకటాల వెనక్కు నెట్టారు. ఉద్యోగాలపేరిట ఇక్కడి యువతకు గాలం వేసి, కంబోడియాకు తరలించి వారి చేత సైబర్ నేరాలు చేయిస్తున్న ముఠాలోని కీలక వ్యక్తిని అరెస్టు చేయడం ఇటీవల తెలంగాణ సైబర్ పోలీసులు సాధించిన ఘనవిజయాల్లో ఒకటిగా చెప్పుకోవచ్చు. దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ఇటీవల 'మన్ కీ బాత్' లో ప్రధాని ఆందోళన వెలిబుచ్చడం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. బాధితులు సకాలంలో పోలీసులకు సమాచారం చేరవేయడంలో జాప్యం చేయడం, నేరగాళ్ల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడంలో బ్యాంకు అధికారుల ఉదాసీన వైఖరి కూడా మోసగాళ్లకు వరంగా మారుతున్నాయి. ఈ విషయంలో పోలీసులు, బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేస్తే తప్ప నేరాలకు ముకుతాడు పడే అవకాశం లేదు. సైబర్ నేరాలపై ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు పోలీసులు శ్రమిస్తున్నా ఫలితం అంతగా కానరావడం లేదు. ఈ విషయంలో పోలీసులతోపాటు బ్యాంకులు, స్వచ్ఛంద సంస్థలు కూడా నడుం బిగించవలసిన అవసరం ఉంది. సైబర్ మోసాలపై హైస్కూలు స్థాయి నుంచి కోర్సులు ప్రవేశపెట్టే విషయాన్ని ప్రభుత్వాలు పరిశీలించాలి. ప్రతి పోలీస్ స్టేషన్లోనూ సైబర్ సెల్ ఏర్పాటు చేసి, నిపుణులను నియమించడం వల్ల సాధ్యమైనంత వరకూ నేరాల వ్యాప్తిని నిరోధించవచ్చు.

# బీటలు వారుతున్న వివాహ వ్యవస్థ



విడాకుల తర్వాత భర్త నుంచి భార్య పొందే భరణానికి సంబంధించిన నిబంధనలు భార్య సంక్షేమానికి ఉద్దేశించినవే తప్ప భర్తను భయపెట్టేందుకో, శిక్షించేందుకో లేక దోపిడీ చేసేందుకో ఉద్దేశించినవి కావంటూ సుప్రీం కోర్టు తాజాగా చేసిన వ్యాఖ్యలు ఎన్నదగినవి. భార్యా బాధితులకు ఊరటనిచ్చేవి కూడా. తన భర్త సంపదకు తగినట్లుగా తనకు భరణం ఇప్పించాలంటూ కేసు వేసిన ఓ గృహిణిని సర్వోన్నత న్యాయస్థానం మందలిస్తూ, ఒకవేళ విడాకులు తీసుకున్నాక భర్త ఆర్థిక పరిస్థితి దిగజారితే బాధ్యత తీసుకుంటారా? అని ప్రశ్నించడం సహేతుకమే. భర్త, అత్తింటివారినుంచి డబ్బు వసూలు చేయాలన్న లక్ష్యంతోనే ఇలాంటి తీవ్రమైన ఆరోపణలతో కేసులు పెడుతున్నారని కూడా ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించడం గమనార్హం. మనోవర్తి అనేది రాజ్యాంగపరంగా సంక్రమించిన హక్కే కాదు, మానవ హక్కుల్లో అది ఒక భాగమని గతంలోనూ సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రత్యేక వివాహ చట్టం, హిందూ వివాహ చట్టం, నేర న్యాయస్మృతి వంటివి మనోవర్తికి సంబంధించిన అంశాలను వివరిస్తున్నాయి. ఈ చట్టాలలోని లొసుగులను ఆధారం చేసుకుని భర్తనుంచి ఎక్కువ డబ్బు గుంజాలనుకునే మహిళలకు తాజా తీర్పు చెంపపెట్టులాంటిదే. గృహహింస నిరోధక చట్టమూ ఇలాంటి ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తమను రాచిరంపాన పెట్టే భర్తలనుంచి, అత్తమామలనుంచి గృహిణులకు రక్షణ కల్పించే ఉద్దేశంతో 2005లో అమలులోకి వచ్చిన ఈ చట్టం కొందరు మహిళలకు పెట్టనికోటలా మారింది. అత్తమామల్ని, భర్తనూ వేధించేందుకు ఈ చట్టం కొందరికి ఆయుధంగా మారుతోందని పలు సందర్భాల్లో న్యాయస్థానాలు ఆందోళన వ్యక్తం చేశాయి. వివాహిత స్త్రీలకు గృహహింస నుంచి రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన సెక్షన్ 498ఎ దుర్వినియోగమవుతోందంటూ గతంలో కలకత్తా హైకోర్టు వ్యాఖ్యానించింది. భర్తతో విభేదించిన మహిళలు అతని తరపు బంధువులందరినీ నిందితులుగా చూపుతున్నారంటూ బాంబే హైకోర్టు ఒక సందర్భంలో అసహనం వ్యక్తం చేసింది. మరో కేసులో అలహాబాద్ హైకోర్టు తీర్పు చెబుతూ పెళ్లికి సంబంధించిన ప్రతి కేసునూ వరకట్న వేధింపుల ఆరోపణలతో పెద్దదిగా చూపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ పేర్కొంది. అంతెందుకు, బెంగళూరుకు చెందిన ఓ టెకీ ఆత్మహత్య ఇటీవల దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. చనిపోయేముందు 80 నిమిషాల సేపు ఆయన చిత్రీకరించిన వీడియోలోనూ, 40 పేజీల సుదీర్ఘ లేఖలోనూ తన భార్య పెడుతున్న చిత్రహింసల గురించి వివరించిన తీరు మానవతావాదుల హృదయాలను ద్రవీభవింపజేసిందంటే అతిశయోక్తి కాదు. ఈ కేసు విషయంలో సుప్రీం కోర్టు%ౌ% వరకట్నం వేధింపుల చట్టాలు దుర్వినియోగమవుతున్నాయనీ, ఇలాంటి కేసుల విచారణలో జాగ్రత్తగా వ్యవహరించాలని న్యాయస్థానాలకు హెచ్చరికలు జారీ చేసింది. ఇదే సందర్భంలో విడాకుల తర్వాత భార్యకు ఎంత భరణం ఇవ్వాలో లెక్కించేందుకు ఎనిమిది అంశాలతో మార్గదర్శక సూత్రాలను కూడా జారీ చేసింది. ఒకప్పుడు ఉద్యోగం పురుష లక్షణం అనేవారు. ఇప్పుడు ఆ నానుడికి కాలం చెల్లింది. గతంలో వంటింటి కుందేళ్లుగా ఉన్న మహిళలు ఇప్పుడు పురుషులతో సమానంగా విద్య, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. పురుషాధిక్య ప్రపంచపు కోటలను బద్దలు కొట్టి అన్ని రంగాలలోనూ దూసుకుపోతున్నారు. మంచిదే, అయితే, కాపురాన్ని ముందుకు నడిపించేవి దంపతులు మధ్య ప్రేమాభిమానాలు, ఆప్యాయతానురాగాలే తప్ప, ఒకరిపై ఒకరు చూపే ఆధిపత్య ధోరణులు ఎంతమాత్రం కాదు. పవిత్రమైన హిందూ వివాహ వ్యవస్థ ఇటీవల పలుమార్లు కాలపరీక్షకు లోనవుతోంది. వివాహంపైనా, జీవితంపైనా సరైన అవగాహన లేని దంపతులు చిన్నాచితకా వివాదాలను కూడా భూతద్దంలోంచి చూస్తూ విడాకుల కోసం కోర్టుకు ఎక్కుతున్నారు. ఒకప్పుడు కాపురాల్లో కలతలు రేగితే పెద్దలు జోక్యం చేసుకుని సర్దిచెప్పేవారు. ఇప్పుడు పరిస్థితిలో మార్పు వచ్చింది. పిల్లలు విడాకులు తీసుకోవాలనుకుంటే సర్దిచెప్పడం అలా ఉంచి, పెద్దలే దగ్గరుండి విడాకులు ఇప్పించే పరిస్థితులు దాపురించాయి. మరోవైపు, వివాహ వ్యవస్థ ఒడిదుడుకులకు లోనవుతున్న విషయాన్ని గమనిస్తున్న యువతీయువకులు పెళ్లిని కాదని, సహజీవనం వైపు మొగ్గుచూపుతున్నారు. దీని వల్ల భారతీయ వివాహ వ్యవస్థ ఉనికే ప్రమాదంలో పడుతోంది. గృహి హింస, మనోవర్తి చట్టాలు దుర్వినియోగమవుతున్నంత మాత్రాన వాటిని రద్దు చేయాలనే వాదనలు ఎంతమాత్రం సహేతుకం కాదు. ఇప్పటికీ సమాజంలో మహిళలపట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది. గృహహింసకు లోనవుతూనే ఉన్నారు. కాబట్టి, వారికి రక్షణగా రూపొందిన చట్టాలలోని లొసుగులను పరిహరించే ప్రయత్నం జరగాలి. వాటిని ఆసరా చేసుకుని భర్తలను, అత్తమామలను వేధించాలనుకునే మహిళల భరతం పట్టేలా చట్టాలను పటుతరంగా రూపొందించాలి. లేనిపక్షంలో పవిత్రమైన వివాహ వ్యవస్థ నాశనమయ్యే ప్రమాదం లేకపోలేదు.

# భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!

విదేశీ పంటలను కూడా భారతదేశంలో రైతులు విస్తారంగా సాగుచేస్తున్నారు. లాభాలు వచ్చే ఏపంటైనా సరే రైతులు తమకున్న కమతంలోనే సాగు చేస్తు దిగుబడులను పొందుతు మార్కెట్ లో లాభాలను చవిచూస్తున్నారు. ఇండోనేషియా, సింగపూర్ దేశాలకే పరిమితమైన చెకుర్మనీస్, ప్రస్తుతం భారత్‌లో కూడా సాగు చేస్తున్నారు.

దీన్ని శాశ్వత ఆకు కూరగా పిలుస్తారు. ఇది అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుని అధిక దిగుబడినిస్తుంది. దీనిలో అనేక పోషకాలు ఉండటంతో ఔషధాల తయారీతో కూడా దీనిని వాడుతున్నారు. ఈపంటను కేరళలలో పెంచుతున్నారు. దీనిని పెరటి మొక్కగా కూడా పెంచుతారు. కంటి సమస్యల నివారణకు, జ్వరం తగ్గడానికి దీనిని ఎక్కువగా వాడుతారు.

**ఒక్కో మొక్క రూ.25**

చెకుర్మనీస్ మొక్క విదేశాలలో బాగా విస్తరించింది. అంతేకాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని దేశ విదేశాలకు ఈమొక్క బాగా పాకింది. దీనిలో విటమిన్ %ఋ% ఎక్కువగా ఉంటటం వల్లన ఇది కంటి సమస్యలను నివారిస్తోంది. దీని ఆకులతో పశువుల మేతగాను, కోళ్లకు మేతగాను దీనిని వాడుతున్నారు. అంతేకాకుండా సలాడ్, సూప్ గా వాడుతున్నారు. చెకుర్మనీష్ మొక్క అన్ని రకాల నేలల్లో పెరుగుతుంది. ఇది కొంతవరకు నీడను తట్టుకోగలదు. కాండం కటింగ్ ద్వారా మరియు తాజా విత్తనాల ద్వారా కూడా వేస్తారు.



**వ్యవసాయంలో రక్షక పంటల ప్రాముఖ్యత.!**

ఈమొక్కలు వెంకటరామన్నగూడెం, హార్టీకల్చర్ రీసెర్చ్ స్టేషన్, డా. వై.యస్.ఆర్. హార్టీకల్చర్ యూనివర్సిటీలో అందుబాటులో ఉన్నాయి. ఒక్కో మొక్కను రూ. 25/-కు విక్రయిస్తున్నారు. వరుస నుండి వరస దూరం 30 సెం.మీ. మరియు మొక్క నుండి మొక్క మధ్య దూరం 10-15 సెం.మీ ఉండాలి. ఒక మొక్కకు వార్షిక దిగుబడి 3 కిలోల ఆకులు మరియు హెక్టారుకు 30 టన్నుల ఆకులను సంవత్సరంలో పండించవచ్చు.

# వేరుశనగ కాయలను నిల్వఉంచేటప్పుడు రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు.!



భారతదేశంలో పండించే ముఖ్యమైన నూనగింజల్లో వేరుశనగ ప్రధానమైనది. ప్రస్తుతం అనేక ప్రాంతాలలో వేరుశనగ కోతలు ప్రారంభమైనాయి. కొన్నిచోట్ల వేరుశనగ కోతలు పూర్తయ్యాయి. కోతలు పూర్తయిన తర్వాత సరైన జాగ్రత్తలు పాటిస్తేనే ఈవిత్తనాన్ని రాబోయే ఖరీఫ్ లో విత్తనం కోసం వాడుకోవచ్చు. లేదంటే విత్తనం పుచ్చు పట్టి పనికి రాకుండా పోతుంది.

ఈబాధల నుండి విముక్తి పొందాలంటే రైతులు వేరుశనగ కోతలు మొదలుకొని నిల్వ చేసేంతవరకు తగు జాగ్రత్తలు పాటించాలి. వేరుశెనగను 70- 80% మొక్కల ఆకులు, కొమ్మలు, పసుపు వర్ణంగా మారి, కాయ డొల్ల లోపలి భాగం నిలువుగా మారినప్పుడు కోయాలి. కోత సమయంలో నేలలో తగినంత తేమ ఉండాలి.

**కోత తర్వాత జాగ్రత్తలు**

కోసిన పంటను తగిన తేమ వచ్చేవరకు మొక్కనుండి కాయలు వేరు చేయుటకు ముందు ఎండబెట్టాలి. ఇది రెండు విధాలుగా చేయవచ్చు, కాయలు పైభాగానికి వచ్చినట్లు వేరుశనగ మొక్కలను చిన్న చిన్న కుప్పలుగా వేయాలి.

లేదా మొక్కలను కర్రలకు కట్టి కాయలు పక్కకు వచ్చేటట్లు చేసి ఎండబెట్టవచ్చు. కాయలలో ఎక్కువ తేమశాతం ఉండే ఎండలో ఆరబెట్టకుండా తేమని 7-8 శాతానికి తీసుకురావాలి. ఇందుకుగాను వేడి గాలిని వదిలి పరికరాన్ని ఉపయోగించడం వలన కాయలను ఎక్కువ ఎండలో ఎండబెట్టుకోకుండానే తేమను తగు శాతానికి తీసుకురావచ్చును. కాయలను కదిలిస్తే ఘల్లుమని శబ్దం వచ్చినప్పుడు కాయలు బాగా ఎండినట్లు అర్థం.

**వేరుశనగలో రసం పీల్చు పురుగుల సమగ్ర యాజమాన్యం.!**

కాయలు పూర్తిగా ఎండక ముందే వర్షం వస్తే, వర్షం ఆగిన తర్వాత కాయలు మరల ఎండబెట్టాలి. లేదంటే శిలింద్రం త్వరగా ఆశిస్తోంది. రబీ కాలంలో పీకేటప్పుడు వాతావరణ ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెంటీగ్రేడ్ కంటే ఎక్కువగా ఉంటుంది.

అలాంటప్పుడు కాయలను నేరుగా ఎండలో ఆరబెట్టకూడదు. నీడలో అరబెట్టాలి. ఎండబెట్టేటప్పుడు వేరే రకాల కాయలు కలవకుండా చూసుకోవాలి. విత్తనం కోసం ముదిరిన కాయలను నిల్వ చేసుకోవాలి.

**గాలి వెలుతురు బాగా ఉండాలి.**

కాయలను నిల్వ చేయడానికి శుభ్రమైన లోపల పాలిథీన్ లైనింగ్ ఉన్న గోనెసంచులను వాడాలి. కాయలను నింపిన సంచులను గాలి వెలుతురు బాగా ఉన్న గదిలో ఉంచాలి. బస్తాలను నేరుగా నేలపై పెట్టకుండా ఒక అడుగు ఎత్తు చెక్క బల్లను పరిచి వాటి మీద మూటలను ఒకదానిపై ఒకటి పది బస్తాలు చొప్పున ఒక వరుసలో ఉంచాలి. కాయలు ఎక్కువ కాలం మొలకెత్తే శక్తిని కోల్పోకుండా ఉండాలంటే నిల్వ చేసే ఉష్ణోగ్రత తక్కువ ఉండాలి కాయలను నెలకొకసారి పరిశీలించి పురుగు ఉధృతిని బట్టి క్రిమిసంహారక మందులను కొట్టాలి.

# వానాకాలంలో పశువుల్లో తర్వగా వచ్చే వ్యాధులు.!



పశువులకు సోకే వ్యాధుల్లో గొంతు వాపు ప్రమాదకరమైనది. ఈవ్యాధిని గురక వ్యాధి అని కూడా పిలుస్తారు. వర్షాకాలంలో పశువులకు సూక్ష్మజీవుల వలన సంక్రమిస్తుంది. ఇది పశువుల్లో తొలకరి వర్షాలు పడినప్పుడు కలుషితమైన నీరు మేత ద్వారా రోగనిరోధక శక్తి తగ్గి వ్యాధులు వ్యాధి బారిన పడతాయి. వర్షాకాలంలో వ్యాధి ఎక్కువగా దున్నలు గేదెలలో వస్తోంది. నీరసంగా ఉన్న పశువులకు వ్యాధి త్వరగా సోకుతోంది. పల్లపు ప్రాంతాలలో వర్షపు నీరు నిలిచే ప్రాంతాలలో ఈవ్యాధి ఎక్కువగా వస్తుంది. ఇది అంటువ్యాధి ఇతర పశువులకు సోకుతుంది. ఈవ్యాధి పాడిపశులకు సోకితే రైతు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఈవ్యాధి పాశ్చరెల్లా ముల్లోసిడా అనే సూక్షజీవి వల్లన వస్తుంది. ఈ సూక్ష్మజీవి ప్రధానంగా ఉష్ణ దేశాల్లో వ్యాపించి ఉంటుంది.

**పశువు నోటి నుంచి కారే చొంగ ద్వారా వ్యాధి**

రాష్ట్రంలో ఈసూక్ష్మజీ వ్యాప్తి చెందినందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున తగు జాగ్రత్తగా వ్యవహరించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే ప్రాంతాలలో పాడి గేదెలు ఆవులు వ్యాధి బారిపడినట్లు చెప్తున్నారు. ఎనిమిది నెలల నుంచి రెండేళ్లలోపు ఉన్న పశువులకు వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గొంతు వాపు వ్యాధి బారిన పశువులను మిగతా పశువులతో కలిపి ఉంచితే వ్యాధి వ్యాప్తి చెందుతుంది. ఒకే పాకలో ఉంచకుండా వాటిని వేరు చేయాలి. వ్యాధి సోకిన పశువు తిన్న గడ్డిని ఆర్యోగ్యకరమైన పశువు తిన్నడం వల్లన ఈవ్యాధి సోకే ఆవకాశం ఉంటుంది. వ్యాధి సోకిన పశువు నోటి నుంచి కారే చొంగ ద్వారా కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ఒక ప్రాంతం నుంచి వేరొక ప్రాంతానికి పశువులను రవాణా చేసినప్పుడు వ్యాధి సోకుతుంది.

**భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!**

**ప్రతి ఏటా టీకాలు వేయించాలి..**

వ్యాధికారక సూక్ష్మజీవులు పశువుల శరీరంలోనికి ప్రవేశించిన రెండు నుంచి ఐదు రోజుల్లోపు వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. జర్వం తీవ్రత 14 డిగ్రీల వరకు ఉంటుంది. చర్మం వదులుగా ఉన్న చోట ద్రవం చేరి గొంతు బాగా ఉబ్బి ఉంటుంది. చేతితో గట్టిగా ఒత్తితే గుంట మాదిరిగా ఏర్పడుతోంది. కళ్ళ నుంచి నీరు ముక్కు నుంచి ద్రవం కారుతోంది. పశువులకు శ్వాస తీసుకోవడం కష్టం అవుతుంది. ముక్కు నుంచి రసపూరితమైన ద్రవాలు కారుతూ ఉంటాయి. ఊపిరితిత్తులు శ్వాస వాహికలో పుండ్లు ఏర్పడి చీము చేరుతోంది. విపరీతంగా దగ్గు వస్తోంది. పశువు ఆయాస పడుతూ శ్వాస పిలుస్తోంది. శ్వాస మరీ కష్టమై నాలుక బయటకు తీస్తోంది. ఒక్కోసారి వ్యాధి సోకిన పశువు లక్షణాలు 24 గంటల్లోపు మృత్యువాత పడే అవకాశం ఉంటుంది. ప్రయోగశాలలో రక్త పరీక్ష చేయించి బైపోలర్ గ్రామ్ నెగిటివ్ బ్యాక్టీరియాని గుర్తించడం వలన వ్యాధిని నిర్ధారిస్తారు. పశువు చనిపోయిన తర్వాత శవపరీక్ష చేసి కూడా వ్యాధిని నిర్ధారించవచ్చు. వర్షాకాలం ముందు జూన్, జూలైలో పశుసంవర్ధక శాఖ ప్రభుత్వం వారు ఉచితంగా అందించే వ్యాధినిరోధక టీకాలు వేయించాలి. ఆతర్వాత ప్రతి ఏటా వ్యాధి నివారణ కోసం టీకాలు వేస్తూ ఉండాలి.

# ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యం కూడా.!

ఏ పంట వేసిన కేవలం జీవనోపాధి కోసం మాత్రమే, ఏ ఆహారం తీసుకున్నా ఆరోగ్యం కోసం మాత్రమే. ఆరోగ్యమే ఆనందం. ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యానికి పునాది మాత్రం రసాయన రహిత సేంద్రియ పంటలే. హరిత విప్లవం నుంచి నేటి వరకు ప్రపంచాన్ని పట్టి పీడించే రసాయన పద్ధతులపై క్రమంగా విముఖత పెరుగుతుంది. ప్రపంచమంతా నేడు సేంద్రియ జపం చేస్తోంది. సకల అనర్థాలకు మూలమైన రసాయన ఎరువులు, పురుగుమందులకు దూరంగా ఉంటూ ప్రకృతి పర్యావరణ విధానాలకు ఆదరణ చూపుతున్నారు. రసాయనక సాగులో ఉన్న లోపాలను గుర్తించి ప్రకృతి బాట పట్టిన రైతులు ఎందరెందరో. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఆరోగ్య సంక్షోభం, అనార్యోగం. కాలుష్యం అనేది నాణ్యమైన ఆహార ఉత్పత్తుల కొరత వంటి అంశాలు ఎంతో మందిని ప్రకృతి వ్యవసాయం వైపు నడిపిస్తున్నాయి.

**ఆరోగ్యమే మహాభాగ్యం**

జనాభా వేగంగా పెరుగుతుంది. జనాభా ఆహార అవసరాలు తీర్చేందుకు పెద్ద ఎత్తున ఆహార పంటల సాగు చేస్తున్నారు. అయినా ఒక్కసారి వరదలు, కరువు, చీడపీడల వల్ల పంట నష్టం తప్పడం లేదు. ఇలాంటి సమయంలో కూరగాయలు, ధాన్యం ధరలు పెరిగిపోయి జనం గగ్గోలు పెడుతున్నారు. అనారోగ్యాలకి కారణమయ్యే మందుల పంటలు వద్దనుకునే వారికి పరిష్కారం మిద్దె తోట. ఇది ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యానికి వరం కూడా. ఒకప్పుడు చిరు దివ్వెగా మొదలైన మిద్దెతోట నేడు కాంతి పుంజమై ప్రకాశిస్తోంది. నగరవాసులు అంతా ఒకర్ని చూసి మరొకరు స్ఫూర్తి పొంది మిద్దె తోటలను విస్తరింప చేస్తున్నారు.తోట పని మాకు చేత కాదు, మావల్ల కాదన్న వారు కూడా మేము సైతం అంటూ ముందుకు వస్తున్నారు. నేడు ప్రతి నగరంలో డాబా సేద్య దారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. సొంతింటి పంటకు మించిన మాధుర్య వంట లేదంటే పంటలు పండిస్తున్నారు. ఇంటికి కావాల్సిన పండ్లు కూడా పండిస్తూ ఇంటి పంట రుచులు ఆస్వాదిస్తున్నారు. ఒకప్పుడు గ్రామాల్లో వేసే మిద్దె తోటలు ఇప్పుడు పట్టణాలకు కూడా పాకాయి. ఉన్న కొద్దిపాటి స్థలంలోనే ఆకుకూరలు, పండ్లతోటలు వేస్తూ లాభాలు పొందడమే కాకుండా ఆరోగ్యాన్ని పొందుతున్నారు.

**డాబాలపై సేంద్రియ సాగు**

కూరగాయలు కొనడానికి అయ్యే ఖర్చులు తగ్గించుకోవడం, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పెరటి తోటల పెంపకమే మార్గం. పట్టణ ప్రాంతాలలో పోషక పదార్థాల నిచ్చే కూరగాయలను పెంచి అందరికి ఆదర్శం అవుతున్నారు. పెరుగుతున్న జనాభాను, పోషకాహార లోపాన్ని, కూరగాయల ధరలను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన తాజా కూరగాయల్ని, ఆకుకూరల్ని, పండ్లను అందుబాటులోకి తెచ్చేందుకు ఇంటి దివ్యవరం. పెరటి తోటల పెంపకం%ొా% డాబా పైన సేంద్రీయ పద్ధతిలో కూరగాయలను పండించుకొని తాజా ఆహారాన్ని కొంతవరకు పొందవచ్చు.

గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లోని డాబాలపై సేంద్రియ సాగు



ద్వారా టి అవసరాలకు సరిపడే కూరగాయలు పండించుకోవచ్చు. అంతే కాదు ఖాళీ స్థలం ఎక్కువగా ఉంటే లక్షల్లో ఆర్జించవచ్చు. టెర్రస్ గార్డెన్ గురించి చాలా మందికి తెలుసు. కానీ భవనాలపై చిన్న చిన్నగా ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఇంటిల్లిపాదికీ కావాల్సిన కూరగాయలు పండ్లు పండించుకోవచ్చు. ఎలాంటి పురుగు మందులు, రసాయనాలతో పనిలేకుండా సేంద్రియ పద్ధతిలో ఆరోగ్యకరమైన ఉత్పత్తులను తీయవచ్చు. కేవలం వ్యవసాయ పొలాల్లోనే కాదు, ఖాళీ జాగాలో, ఇంటి పైకప్పు పైన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు సాగు ద్వారా ధరలను కూడా నియంత్రించవచ్చని వ్యవసాయ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఇంటి పైకప్పుపై కనీసం వంద చదరపు అడుగుల స్థలంలో కూడా ఏటా 300 కిలోల కూరగాయల దిగుబడి తీయవచ్చని పరిశోధనల ద్వారా తేలింది.

**వ్యవసాయ భూములపై ఒత్తిడి తగ్గించాలి**

పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలను తీర్చేందుకు సాగు భూములపై ఒత్తిడి పెంచుతున్నారు. దీంతో భూములు సారాన్ని కోల్పోతున్నాయి. మరోవైపు పట్టణాలు వేగంగా విస్తరించడంతో సాగు భూమి తగ్గిపోతుంది. వీటికి తోడు ఎల్ నినో, లానినో ప్రభావంతో వరదలు, కరువు పరిస్థితులు వెంటాడుతున్నాయి. వీటిని అధిగమించి ఆహార అవసరాలు తీర్చుకోవాలంటే పెరటి సేద్యం, మిద్దె సేద్యం తప్పనిసరి, పట్టణాల్లో, గ్రామాల్లో ఏ కొద్ది ఖాళీ స్థలం ఉన్న అందులో సేంద్రియ పద్ధతిలో కూరగాయలు సాగు చేసుకోవాలి.

ఖాళీ స్థలాలు అందుబాటులో లేకుంటే ఇంటి పై కప్పులపై కూరగాయల సాగు చేపట్టవచ్చు. విశ్రాంత ఉద్యోగులు, గృహిణులే కాదు, వారాంతంలో ఉద్వయోగులు గార్డెన్ లో పని చేయడం ద్వారా ఆరోగ్యంతోపాటు, ఇంటికి కావాల్సిన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు పండించుకోవచ్చు. ఎక్కువ ఖాళీ స్థలం, ఇంటి పై కప్పు అందుబాటులో ఉంటే నెలకు కనీసం రూ.10 వేల నుంచి లక్షల్లో ఆర్జించవచ్చు.

**పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు**

పట్టణాల్లో నివసించే వారికి గ్రామాల్లో లాగా అంతగా ఖాళీ స్థలం ఉండదు. అయితే ఉన్న స్థలంలోనే పెరటి తోటల పెంపకాన్ని చేపట్టవచ్చు. దీనివల్ల ఆహ్లాదకరమైన వాతావరణం తో పాటు, రసాయనాల ప్రభావం లేని కూరగాయలను పొందవచ్చు. పరిసరాల ప్రాంతాల్లో ఉన్నటువంటి ఖాళీ స్థలాల్లో పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు చేస్తున్నారు. కూరగాయల పెంపకం పై బడి పిల్లలకు అవగాహన కల్పించడంతో పాటు పిల్లలు మధ్యాహ్న భోజనానికి అవసరమయ్యే కూరగాయలను పండించవచ్చు.

**ఏడాది పొడవునా కల్తీ లేని కూరగాయలను తినవచ్చు.**

రోజురోజుకు కూరగాయల రేట్లు పెరుగుతున్న నేపథ్యంలో పెరటి తోట సాగు విధానం అందరికీ అనుకూలంగా ఉంటుంది.. పెరటి తోటల పెంపకంలో ఎట్టి పరిస్థితిలోనూ విషపూరితమైన రసాయన మందులు వాడరాదు. పెంపకంలో చిన్న చిన్న పద్ధతులు పాటించడం ద్వారా మంచి దిగుబడి తో పాటు నాణ్యమైన కూరగాయలను పొందవచ్చు.పెరటి తోటల పెంపకం వలన ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ఏడాది పొడవునా కూరగాయలు పొందవచ్చు.కల్తీ లేని కూరగాయలను ఇంట్లోనే తక్కువ ఖర్చుతో పొందవచ్చు. అధిక పోషక విలువలు కలిగిన తాజా కూరగాయలు లభిస్తాయి..కుటుంబ సభ్యులకు, చిన్న పిల్లలకు మొక్కల పై ఆరోగ్యం పైన పోషక విలువలు కలిగిన ఆహార నియమాలపై అవగాహన పెంచవచ్చు. పెరటి మొక్కల పెంపకం వలన మానసిక ఉల్లాసమే కాక, శారీరక వ్యాయామానికి కూడా ఉపయోగపడుతుంది.

**అసలు ఏం చేయాలి**

సాగుచేసే పెరటి తోటల విషయంలో చాలా శ్రద్ధ తీసుకోవాలి. ముందుగా పశువుల ఎరువు వేసి నేలను చదును చేయాలి. తర్వాత పాదులు తీసుకుని విత్తనాలను సరైన దూరంలో విత్తుకోవాలి. విత్తిన వెంటనే తేలికపాటి నీటి తడులు ఇవ్వాలి. ఐదారు రోజులకు ఒకసారి నీటి తడులు ఇవ్వాలి. వేడి వాతావరణం లేకుండా చూసుకోవాలి. ఎప్పటి కప్పుడు కలుపు సమస్య లేకుండా ఎండ, సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. తోటలకు నీటి వసతి దగ్గర ఉండే విధంగా చూసుకోవాలి. విత్తనాలు విత్తేటప్పుడు సరైన దూరం పాటించాలి.టమాటా మొక్కలు నాటిన వెంటనే కర్రలతో లేదా స్టేకింగ్‌తో ఊతం ఏర్పాటు చేయాలి. జాతి కూరగాయలైన కాకర, బీర, సొర వంటి వాటికి పందిర్లు పాకించాలి. ఇంటి పైకప్పుపై నేరుగా మట్టి పోసి సాగు చేయడం సాధ్యం కాదు. అందుకే కుండీలు ఏర్పాటు చేసుకోవాలి. లేదా పాలిథిన్ షీట్ కవర్ వేసుకుని చిన్ని చిన్న గదులు తయారు చేసుకోవాలి. వర్షపు నీరు, మొక్కలకు పోసిన నీడి తడి ఇంటి పైకప్పుకు చేరకుండా జాగ్రత్తలు పాటించాలి. ఇంకా కొంచెం పెట్టుబడి పెట్టగలిగితే షేడ్ నెట్, పాలీహౌస్ ఏర్పాటు చేసుకోవచ్చు. ఇలాంటి ఏర్పాట్లు చేసుకుంటే ఏడాదంతా కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు దిగుబడి తీయవచ్చు. మీ ఇంటి అవసరాలకే కాదు. మీ కాలనీ లోని అందరి అవసరాలు తీర్చవచ్చు. డబ్బు కూడా సంపాదించవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో టెర్రస్ గార్డెన్ చేసే వారికి రాయితీపై పరికరాలు కూడా అందజేస్తున్నారు.

# గురుదక్షిణ - మాతృదక్షిణ



**పట్టువదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్లి, చెట్టుపైనుంచి శవాన్ని దించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసి నడవ సాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, "రాజా, అర్ధరాత్రి వేళ, భీతగొలిపే ఈ స్మశానంలో, తల పెట్టిన కార్యం సాధించేందుకు, దృఢ సంకల్పంతో నువ్వు చేస్తున్న ధైర్య సాహసాలు మేచ్చదగినవే. అయితే వాటితో పాటు మనిషికి లోకజ్ఞత, సమయస్ఫూర్తి, లక్ష్య శుద్ధి ఎంతో అవసరం. అవి లేనివాడు కార్యం సిద్ధించే తరుణంలో దాన్ని చేజేతులా జారవిడవడం జరుగుతుంది. ఇందుకు ఉదాహరణంగా సునందుడనే వాడి కథ చెబుతాను, శ్రమ తెలియకుండా విను" అంటూ ఇలా చెప్ప సాగాడు**



పూర్వం విరూపదేశానికి బృహస్పతి లాంటి బుద్ధిశాలి అయిన మంత్రి వుండే వాడు. మహారాజు శూరసేనుడు ప్రతి విషయానికి మంత్రి మీదనే ఆధార పడేవాడు. ఆయన పాలనలో దేశం సుభిక్షంగా వుంది. దురదృష్టవశాత్తు మహామంత్రి అకాల మరణానికి గురయ్యాడు. శూరసేనుడు కొత్త మంత్రిని ఎన్నుకుని, ఆయన సలహాలతో రాజ్య పాలన చేయ సాగాడు.కొత్త మంత్రికి రాజును మెప్పించడం బాగా తెలుసు కానీ, సలహాలివ్వడం బొత్తిగా చేత కాదు. అయినా తనకు తోచిన సలహాలిస్తూంటే రాజ్యపాలన అస్తవ్యస్తంగా సాగింది. కొందరు రాజుకీ విషయం చెబితే ఆయన అంగీకరించి, "మంత్రి సలహా తోనే రాజ్యం సుభీక్షంగా వుంది. మంత్రి అన్నవాడు తప్పుడు సలహాలివ్వలేదు. రాజ్యంలో ఇబ్బందులు వస్తే అవి తాత్కాలికం," అన్నాడు.చివరకు రాజగురువు కూడా శూరసేనుడిని, మంత్రి సలహాల గురించి హెచ్చరించాడు. రాజు నవ్వి, "గురువర్యా! తమకు దేవకార్యాల గురించి తెలిసినట్లు రాజకార్యాల గురించి తెలియదు. పాత మంత్రి సలహాలను కూడా ఆరంభంలో కొందరు తప్పుగా అర్ధం చేసుకున్నారు. కొత్త మంత్రి సలహాల గొప్పతనం, కొద్ది కాలంలోనే అందరూ అర్ధం చేసుకుంటారు" అన్నాడు.అందుకు రాజగురువు ఏమి అనలేక పాత మంత్రి ఇంటికి వెళ్ళాడు. పాత మంత్రి భార్య ఆయనకు నమస్కరించి ఉచితాసనం చూపించింది. రాజ గురువు ఆమెను ఆశీర్వదించి, "అమ్మాయీ! మహారాజు శూరసేనుడు, నీ భర్త వల్ల బాగా ప్రభావితుడైనాడు. కానీ నీ భర్త మంత్రి స్థానాన్ని ఇప్పుడొక మూరు?డు ఆక్రమించాడు. వాడు తన తప్పుడు సలహాలతో దేశానికి హాని కలిగిస్తున్నాడు. మెచ్చుకోలు కబుర్లతో రాజుని మెప్పించి, తన స్థానం పటిష్ఠం చేసుకున్నాడు. కేవలం మంత్రి సలహాలపైనే ఆధార పడడం, ఏ రాజుకూ మంచిదికాదని శూరసేనుడు గ్రహించలేకపోతున్నాడు. ప్రస్తుతానికి మనం చేయగలిగిందేమీ లేదు. కాని నువ్వు దేశానికొక ఉపకారం చేయాలి. నీ కుమారుడు సునందుడికిప్పుడు పదేళ్ళ వయసు గదా! చండకారణ్యం లోని వితండుడి గురుకులాశ్రమానికి వాణ్ని పంపు. వితండుడు నీ కుమారుడిని విచక్షణ జ్ఞానం గల మహా మంత్రిగా తీర్చి దిద్దుతాడు. నీ కుమారుడు విద్య ముగించుకుని తిరిగి వచ్చేవరకూ, మన దేశానికి మోక్షం లేదు," అన్నాడు.పాత మంత్రి భార్య అందుకు సరేనని అలాగే చేసింది. పదేళ్ళ వయసులో సునందుడు, తల్లిని విడిచి చండకారణ్యం చేరుకున్నాడు.అక్కడ వితండుడు, వాణ్ణి చూసి విషయమడిగి తెలుసుకుని, "గురుకులానికి జ్ఞాన సముపార్జన కోసం రావాలి. మంత్రి పదవిని ఆశించి రాకూడదు. అయినా నీకింకా పదవి గురించి ఆలోచించే వయసు రాలేదు." అన్నాడు.సునందుడు వితండుడికి నమస్కరించి, "గురువర్యా! నా తండ్రి మంచి సలహాలతో మహారాజుకు సాయ పడిన మాట నిజం. ఆ విధంగా దేశానికి ఉపకారం జరిగింది. కానీ నా తండ్రి కారణంగా రాజుకు మంత్రి సలహాలన్నీ మంచి సలహాలేనన్న దురభిప్రాయం కలిగింది. అది తొలగించాల్సిన భాద్యత నాది. సమర్థుడైన మంత్రి, రాజులో విచక్షణా జ్ఞానాన్ని పెంచుతాడు తప్ప, అన్నింటికీ తనపై ఆధారపడేలా చేయడు. నా తండ్రి చేసిన తప్పును సవరించడం కోసమే నేను తమ వద్దకు వచ్చాను." అన్నాడు.వితండుడు, సునందుణి దీవించి, "నీలో గొప్ప తెజస్సుంది. నీ మాటలు వయసుకు మించిన తెలివిని సూచిస్తున్నాయి. నిన్ను సకల శాస్త్ర పారంగాతుడిని చేసి, నా తర్వాత ఈ గురుకులాన్ని నీకి అప్పగించాలనిపిస్తోంది. అయితే, నీ అభిప్రాయం కూడా న్యాయమైనదే! కానీ ఒక్క విషయం గుర్తుంచుకో! కేవలం ఉద్యోగం, పదవిని ఆశించి చదివేవాడు, జీవితంలో ఎందుకూ కొరగాకుండా పోతాడు." అన్నాడు.సునందుడు వినయంగా తలవంచి ఊరుకుని, ఆ రోజే విద్యాభ్యాసం ప్రారంభించాడు. వితండుడు వాడికి అన్నీ నేర్పుతూనే రాజరికం, మత్రంగాల గురించి కూడా వివరిస్తుండేవాడు. ఆ విధంగా మూడు సంవత్సరాలు గడిచేసరికి, వాడు తనకంటేముందు చేరినవారిని కూడా అధిగమించి గురుకులంలో ప్రథముడుగా నిలిచాడు.ఒక రోజు వితండుడు శిష్యులు అందర్నీ సమావేశ పరించి, "మీ లో రమాకాంతుడు ఎందుకూ కోరగానివాడని గుర్తించాను. ఇన్నేళ్ళ నా శిక్షణ వాడి విషయంలో వృధా అయిందని నాకెంతో బాధగా వుంది. మీలో ఎవరైనా వాడి బాధ్యతను స్వీకరించి, వాడి మెదడులో రవ్వంత జ్ఞానాన్ని ప్రవేశించ పెట్టినా, నాకు సంతోషం. అలా చేసినవాడికి నా తదనంతరం గురుకులం అప్ప జెబుతాను." అన్నాడు.ఇది వింటూనే రమాకాంతుడు కోపంగా లేచి, "నా సాటి వారిచేత పాఠాలు చెప్పించుకునేందుకు నేనిక్కడికి రాలేదు. నలుగురి ముందూ నా గురువే నన్నిలా అవమానించాక, నాకిక్కడ పనేముంది?" అని వెళ్ళిపోయాడు.అప్పుడు వితండుడు నిట్టూర్చి, "రమాకాంతుడికి మంత్రి కావాలన్న కొరిక బలంగా వుంది. అందువల్ల ఏ విద్య అబ్బలేదు." అన్నాడు.మరొక రెండు సంవత్సరాలకు సునందుడి విద్యాభ్యాసం పూర్తయ్యింది. వాడు వితండుడిని గురుదక్షిణగా ఏమి కావాలని అడిగాడు."నువ్వు నా గురుకులాన్ని నడుపుతానంటే అదే నాకు గురుదక్షిణ!" అన్నాడు వితండుడు."గురువర్యా! గురువుకంటే ప్రథమ స్థానం తల్లిదని సర్వ శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. మాతృదక్షిణను కాదని గురుదక్షిణ ఇమ్మని తమరాదేసిస్తే, అలాగే చేస్తాను!" అన్నాడు సునందుడు."పదిహేనేళ్ళ వయసుకే ఇంతవాడివయ్యావు. నీ జ్ఞానం ఒక రాజ భావనానికీ, నీ తెలివి ఒక రాజుకు పరిమితం కావడం ఇష్టం లేక అలా అన్నాను. నీ మనసుకు తోచిన పని ఏది చేస్తే, అదే నా గురు దక్షిణ. వెళ్లిరా నాయనా!" అన్నాడు.ునందుడు విరూపదేశారిగ వెళ్ళాడు. సూరసేనుడు ఇప్పుడు రాజ్యమేలడం లేదని, ఆయన అనారోగ్యంతో మంచం పట్టడం వల్ల మూడు సంవత్సరాల నించి ఆయన కుమారుడు వీరసేనుడు రాజ్యమేలుతున్నాడని తెలుసుకున్నాడు.వీరసేనుడు గొప్ప అహంకారి. అన్నీ తనకే తెలుసనుకుంటాడు. తనకు సలహాలివ్వడానికి కాక, తను చెప్పింది అవుననడానికి మంత్రి కావాలి అతడికి! తన తండ్రి సూరసేనుడిని మెప్పించిన మంత్రి అనర్హుడని అంతా అనడం వల్ల, కొత్త మంత్రి కోసం ప్రకటన చేశాడు.సునందుడు ఇల్లు చేరగానే తల్లి ఈ విషయాలన్నీ చెప్పి, "నువ్వు సరైన సమయానికి వచ్చావు. రేపే వీరసేనుడు కొత్త మంత్రిని ఎన్నుకోబోతున్నాడు. నువ్వాయనకు మంత్రివై, తండ్రిని మించిన తనయుడనిపించుకోవాలి." అన్నది.దురదృష్టం కొద్ది ఆ రాత్రే సునందుడికి వొళ్ళు తెలియని జ్వరం వచ్చింది. అప్పుడు రాజగురువు వచ్చి వాణ్ణి కలుసుకుని, "నాయనా! కొత్త మంత్రి ఎన్నిక అయిపొయింది. నీవు వచ్చినట్లు నాకు ఆలస్యంగా తెలిసింది. ఇప్పటికైనా సమయం మించిపోలేదు. నాతొ వస్తే రాజుకు నిన్ను పరిచయం చేస్తాను. నేను చెబితే ఇద్దరు మంత్రులను తీసుకునేందుకు రాజు వెనకాడడు. ప్రస్తుత పరిస్థితిలో దేశానికి నీ అవసరం ఎంతైనా వుంది." అన్నాడు.సునందుడు అందుకు అంగీకరించినా, ముందుగా కొత్త మంత్రిని కలుసుకుని మాట్లాడాలన్నాడు. రాజగురువు వాణ్ణి కొత్త మంత్రి వద్దకు తీసుకు వెళ్ళాడు. వితండుడు ఎందుకూ పనికి రానివాడని తీర్మానించిన రమాకాంతుడక్కడ వాడికి కొత్త మంత్రి వేషంలో దర్శనమిచ్చాడు.ఇద్దరూ పరస్పరం కుశల ప్రశ్నలు వేసుకున్నాక, రాజగురువు రామాకంతుడికి తన మనసులోని మాట చెప్పాడు. అందుకు రమాకాంతుడు ఎంతో సంతోషించి, "మనమిద్దరం కలిసి మంత్రులుగా ఒకే రాజు వద్ద పనిజేయడం, నా అదృష్టంగా భావిస్తాను." అన్నాడు. సునందుడు మాత్రం రామాకాంతుడి భుజం తట్టి, "నేను నిన్ను అభినందించాలని వచ్చాను. గురువుగారు గురుకులం బాధ్యతా తీసుకుంటే, అదే నా గురుదక్షిణ అన్నారు. ఆయన మాట కాదనలేను. నేనిప్పుడు చండకారణ్యానికి వెళుతున్నాను." అని ఇంటికిపోయి, తల్లిని వెంటబెట్టుకుని చండకారణ్యం లోని గురుకులానికి బయలుదేరాడు.భేతాళుడు ఈ కథ చెప్పి, "రాజా, గురుదక్షిణకంటే, మాతృదక్షిణ ముఖ్యమని రాజ్యానికి తిరిగి వచ్చి మంత్రి కాదలచిన సునందుడు, మనసెందుకు మార్చుకున్నాడు? వీరసేనుడు కొత్త మంత్రిని కాదలచిన సునందుడు, మనసెందుకు మార్చుకున్నాడు? వీరసేనుడు కొత్త మంత్రిని ఎన్నుకునే రోజునే తనకు జ్వరం వచ్చి ఇల్లు కదలలేకపోవడం దైవ సంకల్పం అనుకున్నాడా? అలా కాక, రామాకాంతుడి వంటి పనికిమాలిన వాడితో కలిసి పని చేయడం అవమానంగా భావించాడా? అన్నిటినీ మించి, అలాంటి అసమర్థుడు మంత్రిగా ఉన్నప్పుడే రాజుకు తనబోటివాడి అవసరం అతిముఖ్యమని ఎందుకు గ్రహించలేక పోయాడు? వితండుడి వంటి ఉద్దండ పండితుడి వద్ద శిక్షణ పొందినా సునందుడిలో లోకజ్ఞానం, సమయ స్ఫూర్తి, లక్ష్యశుద్ధీ లోపించడానికి కారణం ఏమిటి? ఈ సందేహాలకు సమాధానం తెలిసికూడా చెప్పకపోయావో, నీ తల పగిలిపోతుంది." అన్నాడు.దానికి విక్రమార్కుడు, "తన విద్యా, తెలివితేటలూ ఒక రాజుకు పరిమితం చేయకుండా, ఎందరికో ఉపయోగపడేలా చేయమని గురువు చెప్పినా వినకుండా, సునందుడు ఇంటికి తిరిగి వచ్చాడు.

అందుకు కారణం వాడికి తల్లీ, రాజగురువుల పట్ల గల భక్తీ గౌరవాలు. అయితే, కొత్త రాజు వీరసేనుడు మంత్రిని ఎన్నుకున్న తీరు వాడిని ఆశ్చర్య పరచాడమేగాక, ఆలోచించేలా చేసింది.

వీరసేనుడు ఆహంకారే కావచ్చు, కాని తెలివైనవాడు. ఆయన తెలివితక్కువ వాడైతే, మంత్రి తెలివైనవాడైనా తెలివి వృధా. సునందుడు తెలివైనవాడు కాబట్టి తన సలహాలతో రాజుకు సాయపడగలడు. అయితే రాజు తన తెలివి అంటా వెచ్చించి రామాకాంతుడిని మంత్రిగా ఎన్నుకున్నాడు. ఒక తెలివైనవాడు రామాకాంతుడి లాంటి వాణ్ణి మంత్రిగా ఎన్నుకున్నాడాంటే అర్ధమేమిటి? ఆయన దృష్టిలో మంత్రి పదవికి ఏమాత్రమూ విలువు లేదన్న మాట. అది కేవలం అలంకారప్రాయం మాత్రమే. అలాంటి మంత్రి పదవికోసం, సునందుడు తన విద్యావిజ్ఞానాలను వృధా చేసుకుంటే, అది మాతృ దక్షిణ అనిపించుకోదు. అందుకే వాటిని గురుదక్షిణ గా ఇచ్చి, గురుకులాన్ని సమర్ధవంతంగా నడిపి, తన జీవితాన్ని సార్థకం చేసుకుందామని అనుకున్నాడు.

## ఉల్లిపాయల పండుగ!



రకరకాల ఉత్సవాల గురించి విని ఉంటారు. ఎన్నో పండుగలు జరుపుకొని ఉంటారు. కానీ స్విట్జర్లాండ్‌లో జరిగే ఒక ఉత్సవం మాత్రం చాలా భిన్నమైంది. ఎందుకంటే ఈ ఉత్సవంలో ఉల్లిపాయలను అలంకరించి ప్రదర్శిస్తారు.

ఏటా స్విట్జర్లాండ్‌లో ఆనియన్ ఫెస్టివల్ నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు ఉల్లిపాయలను పోలిన దుస్తులు ధరిస్తారు. ఆట పాటలతో సందడిగా గడుపుతారు. ఉత్సవంలో ఎటుచూసినా రకరకాల రూపాల్లో అలంకరించిన ఉల్లిపాయలే కనిపిస్తాయి. వ్యాపారులు, రైతులు ఉల్లిపాయలను అలంకరించి ప్రదర్శనకు పెడతారు. ఈ ఫెస్టివల్‌ను చూడడానికి దేశవిదేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. రకరకాలుగా అలంకరించిన ఉల్లిపాయలను కొనుగోలు చేయడానికి సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. ఇక ఫెస్టివల్‌లో ఉల్లిపాయలతో చేసిన రకరకాల వంటలు నోరూరిస్తాయి.

## చెక్కుచెదరని టవర్!



వందేళ్ల క్రితం నిర్మించిన పద్నాలుగు అంతస్థుల టవర్ ఇప్పటికీ చెక్కు చెదరలేదు. లండన్‌లోని స్వే అనే గ్రామంలో ఉన్న ఈ టవర్ నిర్మాణం వెనకఅనేక విశేషాలున్నాయి.ఆండ్రూ థామస్ అనే వ్యక్తి ఈ టవర్ నిర్మించాడు. 1879లో మొదలెట్టి 1985లో పూర్తిచేశారు. ఈ కట్టడానికి 40 మంది కూలీలు ఆరేళ్లపాటు శ్రమించారు. ఈ టవర్ 216 అడుగుల ఎత్తు, 18 అడుగుల వ్యాసార్థంతో ఉంటుంది. ఈ టవర్ ప్రత్యేకత ఏమిటంటే దీని నిర్మాణంలో స్టీల్ ఉపయోగించలేదు. స్టీల్ వాడకుండా నిర్మించిన అతి ఎత్తైన నిర్మాణంగా ఈ టవర్ గుర్తింపు పొందింది. నిర్మాణం పూర్తయ్యాక చాలా ఏళ్ల వరకు నిరుపయోగంగానే ఉంది. 45 ఏళ్ల క్రితం దీన్ని నివాస గృహంగా మార్చారు. టవర్ పై భాగం విశాలంగా ఉంటుంది. వస్తువులన్నీ అమర్చుకోవడానికి కావలసినంత స్థలం ఉంటుంది.

## కాగితం పువ్వు

కావలసిన వస్తువులు:
రంగు కాగితాలు
స్ట్రా
పెన్సిల్
కత్తెర
జిగురు
టేప్



**తయారుచేయు విధానం:**
తెల్లకాగితంపై పువ్వు రేకులను గీయండి. తరువాత ఆ గీతల వెంబడి కత్తిరించండి. ఫ ఇప్పుడు మొదటి రేకును చివరి రేకును జిగురుతో అతికించండి. ఫ ఈ పువ్వును స్ట్రాకి ఒక చివర టేప్‌తో అతికించండి. పసుపు రంగు కాగితాన్ని స్ట్రాపై అతికించండి. ఆకుపచ్చరంగు కాగితంతో కొన్ని ఆకులను తయారు చేసుకోండి. ఈ ఆకులను స్ట్రాకి రెండు వైపులా అతికిస్తే కాగితం పువ్వు రెడీ!



## పట్టు తప్పితే... గల్లంతే!

మీరు చెట్లు ఎక్కగలరేమో కానీ ఈ మెట్లు ఎక్కలేరు. ఎందుకో తెలుసా? ఈ మెట్లు ఎక్కాలంటే బోలెడంత గుండె ధైర్యం కావాలి. పొరపాటున కాలు జారితే గల్లంతవ్వడం ఖాయం. వీటిని 'హైకూ మెట్లు' అని పిలుస్తారు. ఇంతకీ ఇవి ఎక్కడున్నాయో తెలుసా?అమెరికా హవాయి ద్వీపాల్లో ఒకటైన ఒహాహు ద్వీపంలో ఈ మెట్లు ఉన్నాయి. వీటిని 1942లో అమెరికా నౌకాదళం నిర్మించింది. పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న తమ నౌకలకు రేడియో సంకేతాలు అందించడానికి ఎత్తైన ప్రదేశంలో యాంటెన్నా నిర్మించాలని నౌకాదళం భావించింది.

అందుకోసం ఈ కొండ ప్రాంతాన్ని ఎంచుకుంది. కొండపైకి చేరుకోవడానికి మెట్లు ఏర్పాటు చేసింది. మొత్తం 3922 మెట్లు ఉన్నాయి. కొన్ని చోట్ల మెట్లు కొండపైకి నిట్టనిలువుగా ఉంటాయి. ప్రకృతి ప్రేమికులు, సాహసాలను ఇష్టపడే వారు ఈ మెట్లు ఎక్కి కొండపైకి చేరుకునేందుకు ఉత్సాహం చూపుతుంటారు. కొండపై నుంచి చూస్తే ప్రకృతి సౌందర్యం ఆకట్టుకుంటుంది. దఅయితే ఇక్కడ ప్రమాదాలు జరగడంతో సాధారణ ప్రజలు ఈ మెట్లు ఎక్కకుండా నిషేధం విధించారు.